www.prajanaava.in

Telugu Daily


# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 54 | బుధవారం | 7 ఆగస్టు 2024



చరిత్ర సృష్టించిన నీరజ్ చోప్రా


8 లో..

# కోర్టులో తేలేదాకా స్పీకర్ నిర్ణయం తీసుకోరా?

## ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై విచారణ

### ఆదేశాలిచ్చేదాకా చర్య చేపట్టరా?

### పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు ప్రశ్న



**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేలా ఆదేశాలివ్వాలన్న పిటిషన్లపై కోర్టులో తేలేదాకా స్పీకర్ నిర్ణయం తీసుకోరా.. అంటూ హైకోర్టు సోమవారం అడ్వొకేట్ జనరల్ ని ప్రశ్నించింది. ఇప్పటికే నెల గడిచిందని, ఒకవేళ ఇంకో మూడు నెలలు వీటిపై నిర్ణయం వెలువరించకపోతే స్పీకర్ కూడా చర్యలు చేపట్టరా అని అడిగింది. భారాస తరఫున ఎన్నికై కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్, భాజపా శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లపై సోమవారం జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి

మిగతా 2 లో



## అమెరికాలో బిజీగా సీఎం రేవంత్

### పలు కంపెనీలతో చర్చలు.. ఒప్పందాలు

### తెలంగాణలో ఆర్సీసీఎం కంపెనీ కార్యకలాపాలు

### ప్రతినిధులతో అధికారుల ఒప్పందం

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:**

టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీసియం కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెరికా పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం ఆర్సీసియం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలో కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్సీసియం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ ఆఫీసును విస్తరించనుంది. ఆర్సీసియం లాంటి కంపెనీలకు తగినంత మద్దతు పాటు మౌలిక సదుపాయాలను అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ మంత్రి శ్రీధర్? బాబు చెప్పారు. ప్రపంచ స్థాయి టెక్ కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యమున్న మానవ వనరులుండటంతో.. హైదరాబాద్‌ను తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్లు కంపెనీ సీఈవో గౌరవ్ సూరీ తెలిపారు. ఐటీ రంగంలో బహుముఖ వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు. కంపెనీ విస్తరణకు

మిగతా 2 లో



ఢిల్లీ లిక్కర్ కేసులో

## కీలక పరిణామం

డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ ఉపసంహరించుకున్న కవిత

2 లో..

## రుణమాఫీ కాలేదని వేలాది రైతుల ఫోన్లు


### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, ప్రజానావ:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయట్లేదని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశం జరిగింది. కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 'హర్ ఘర్ తిరంగా', స్థానిక సంస్థల ఎన్నిలకపై నేతలు చర్చించారు. ఈ సంద ర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. అలాగే మాజీ కేంద్ర మంత్రి సుష్మాస్వరాజ్ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికిపూలమాల వేసి ఘనంగా నివాళి అర్పి చారు. ఇకపోతే భాజపా కార్యాలయంలో రుణమాఫీకి సంబంధించి కాల్‌సెంటర్

మిగతా 2 లో



3 లో..

## సాగర్, శ్రీశైలంకు భారీగా వరద

గేట్లు ఎత్తి నీటి విడుదల

## తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల

ఆందోళన కలిగిస్తోందంటూ కేటీఆర్ పోస్ట్

2 లో..



## ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

మాది చేతల ప్రభుత్వం: మంత్రి ఉత్తమ్

2 లో..





న్యాయవాదుల తీరుపై సీజేఐ చంద్రచూడ్ అసహనం

- ఎంత ఒత్తిడితో పని చేస్తున్నామో గమనించారా
- అందరూ తమ కేసులే ముందంటే ఎలా అని ప్రశ్న

3 లో..

## రుణమాఫీ అందనివారు ఫిర్యాదు చేయొచ్చు

- ఆగస్ట్ 15 కల్లా రెండు లక్షల రుణ మాఫీ
- బీఆర్ఎస్ రాజకీయ విమర్శలను పట్టించుకోం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

2 లో..



తెలంగాణలో రెండురోజులు

## భారీ వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

**ఖైరతాబాద్, ప్రజానావ:**

తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న మూడు-రోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో పలుచోట్ల వీచే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి

మిగతా 2 లో



2 లో..

నగర తాగునీటికి గోదావరి రెండోదశకు

## అనుమతి

- రెండోదశ పనులకు ప్రభుత్వం రూ.5,560 కోట్లు

# కోర్టులో తేలేదాకా స్పీకర్ నిర్ణయం తీసుకోరా?

(మొదటిపేజీ తరువాయి)




మరోసారి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా కోర్టులో పిటిషన్లు పెండిరగ్‌లో ఉన్నంతవరకు స్పీకర్ నిర్ణయం తీసుకోరా అని న్యాయమూర్తి ప్రశ్నించగా ఏజీ ఎ.సుదర్శన్‌రెడ్డి సమాధానమి స్తూ ఇవి రాజ్యాంగపరమైన అంశాలని, వాటిని కోర్టులు దాటవేయలేవని పేర్కొన్నారు. పిటిషన ర్లు కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు స్పీకర్‌కు ఫిర్యాదులు ఇచ్చిన వెంటనే హైకోర్టును ఆశ్ర యించారన్నారు. వాటిని పరిశీలించడానికి స్పీకర్‌కు తగిన గడువు కూడా ఇవ్వలేదన్నారు. పిటిషనర్లు స్పీకర్‌పై తీవ్రమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ నిర్ణయం తీసుకునేదాకా కోర్టులు జోక్యం చేసుకోజాలవని సుప్రీంకోర్టు వెలువరిం చిన పలు తీర్పులను ప్రస్తావించారు. స్పీకర్ నిర్ణయం తీసుకున్న తరువాత వాటిని సవిరీక్షిం చవచ్చున్నారు. పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపిస్తూ.. పిటిషన్లను తీసుకోవడానికే స్పీకర్ కార్యాలయం నిరాకరించిందని, హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలు చేసిన తరువాత తీసుకుందన్నారు. నెల రోజుల తరువాత కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ట్రిబ్యునల్‌గా స్పీకర్ నిర్దిష్ట గడువులోగా పిటిషన్లను తేల్చాల్సి ఉందన్నారు. వీటిపై మంగళవారం కూడా వాదనలు కొనసాగనున్నాయి.

# ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక పరిణామం

## డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ ఉపసంహరించుకున్న కవిత

**న్యూఢిల్లీ:** దేశ వ్యాప్తంగా పెను సంచల నం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసు లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత ఉపసంహరించుకున్నారు. సోమవారం రౌస్ అవెన్యూ కోర్టులో కవిత డిఫాల్ట్ బెయిల్ కేసు విచారణ వాయిదా పడింది. కవిత తరపు న్యాయవాదులు విచారణకు హాజరుకాకపోవడంతో జడ్జి కావేరి బవేజా అసహనం వ్యక్తం చేశారు. వాదనలకు రాకపోతే పిటిషన్ ఉపసంహరించుకోవాలని జడ్జి కావేరి బవేజా పేర్కొన్నారు. రేపటికి కేసును వాయుదా వేస్తూ కోర్టు తుది విచారణ జరుపుతామని తెలిపింది. బుధవారం విచారణ జరగనున్న నేపథ్యంలోకేసును కవిత న్యాయవాదులు ఉపసంహరించుకున్నారు. సీబీఐ చార్జ్‌షిట్ లో తప్పులు ఉన్నాయని కవిత డిఫాల్ట్ బెయిల్‌కు అర్హురాలని జూలై 6న కవిత న్యాయవాదులు డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ వేశారు. చార్జ్‌షీట్లో తప్పులేవి లేవని సీబీఐ తెలిపింది. ఇప్పటికే సీబీఐ చార్జ్ షీట్‌ను జూలై 22న కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఆగస్టు 9న చార్జ్‌షీట్‌పై రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరపనుంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇప్పట్లో తీహార్ జైలు నుంచి బయటికి వచ్చే మార్గాలు ఏ మాత్రం కనిపించట్లేదు. ఇప్పటికే బెయిల్ పిటిషన్‌ను పలుమార్లు పక్కనెట్టిన రౌస్ అవెన్యూ కోర్టు.. సోమవారం నాడు డీఫాల్ట్ బెయిల్ పిటిషన్ విచారణను వాయిదా వేసింది. ఇవాళ్కెనా విచారణకు వస్తుందనుకుంటే.. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత ఉపసంహరించుకున్నారు. కవితను మార్చి 15న తొలుత ఈడీ, ఆ తర్వాత ఏప్రిల్ 11న సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి కూడా కవిత బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే ఈడీ, సీబీఐ పెట్టిన రెండు కేసుల్లోనూ సాధారణ బెయిల్ ఇవ్వాలన్న పిటిషన్‌ను గతంలోనే ట్రయల్ కోర్టు కొట్టివేసింది. ఈ ఆదేశాలను ఢిల్లీ హైకోర్టులో కవిత సవాల్ చేశారు. అయితే ఆమెకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. ఈ నేపథ్యంలోనే ట్రయల్ కోర్టులోనే మళ్లీ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.

దీన్ని జూలై 22న విచారించిన ట్రయల్ కోర్టు జడ్జి కావేరి బవేజా కేసును సోమవారానికి(ఆగస్టు 5) వాయిదా వేశారు. నిన్న విచారణకు కవిత తరుఫు న్యాయవాదులు హాజరు కాలేదు. ఇవాళ డీఫాల్ట్ బెయిల్ పిటిషన్‌ను కవిత ఉపసంహరించుకున్నారు.

# రుణమాఫీ కాలేదని వేలాది రైతుల ఫోన్లు

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేశామని కిషన్ రెడ్డి అన్నారు. దీనికి వేల సంఖ్యలో ఫోన్లు వస్తున్నాయి. రుణమాఫీ కాలేదని రైతులు ఫోన్ చేసి చెబుతున్నారు. రుణమాఫీ కాకపోవడంతో వారంతా ఆందోళనలో ఉన్నారు. రుణమాఫీకి ప్రాతిపదిక ఏంటో తెలియట్లేదని రైతులు చెబుతున్నారని అన్నారు. వచ్చే నాలుగన్నరేళ్లు భాజపా నేతలు కష్టపడి పనిచేయాలి. తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి 36 శాతం ప్రజలు ఓట్లు వేశారు. ప్రజల తీర్పును సవాలుగా తీసుకొని అంకిత భావంతో పనిచేద్దాం. ఆగస్టు 15న ఎర్రకోటపై 11వ సారి మోదీ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# నగర తాగునీటికి గోదావరి రెండోదశకు అనుమతి


## పనులకు ప్రభుత్వం రూ.5,560 కోట్లు

**హైదరాబాద్, ప్రజానావ:** హైదరాబాద్ మహానగర తాగునీటి అవసరాలను మెరుగుపరిచేందుకు గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్-2కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ మంగళవారం జీవో జారీ చేసింది. రెండో దశ పనులకు ప్రభుత్వం రూ.5,560 కోట్లు కేటాయించింది. ఈ ప్రాజెక్టులో నగరానికి అదనపు జలాలను తరలించడంతో పాటు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాలను సైతం నింపనున్నది. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ విధానంలో పనులు పూర్తి చేయనుంది. ప్రస్తుతం హైదరాబాద్ తాగునీటి అవసరాలకు అన్ని సోర్సుల నుంచి 580 ఎంజీడీల నుంచి 600 ఎంజీడీల నీరు సరఫరా అవుతున్నది. 2030 నాటికి నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని 170 ఎంజీడీల అదనపు జలాల్ని సరఫరా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఇందు కోసం గోదావరి నుంచే 30 టీఎంసీల నీటిని వాడుకునే వెసులుబాటు ఉన్నది. 2030 నాటికి హైదరాబాద్ నగర తాగు నీటి డిమాండ్ 750 ఎంజీడీలకు పెరుగుతుందని అంచనా. 2050 నాటికి 1014 ఎంజీడీలుగా ఉండబోతున్నది. ఫేజ్-1 కింద నగర ప్రజల నీటి అవసరాల కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి జలమండలి ఇప్పటికే 10 టీఎంసీల నీరు తరలిస్తున్నది. తాజాగా పథకం రెండో దశ ద్వారా మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుంచి మరో 15 టీఎంసీల నీరు వాడుకునే అవకాశం ఉంది. ఈ 15 టీఎంసీల్లో 10 టీఎంసీలు నగర ప్రజల తాగునీటి అవసరాలకు పోగా.. మూసీ ప్రక్షాళనలో భాగంగా జంట జలాశయాలను పునరుజ్జీవనం చేసేందుకు మిగిలిన 5 టీఎంసీలను ఉపయోగించను న్నారు. ప్రాజెక్టుకు సంబంధిం చిన డీపీఆర్‌ను వాప్కోస్ కంపెనీ సిద్ధం చేసింది. ఇందులో పంప్ హౌస్‌లు, సబ్‌స్టేషన్లు, మల్లన్న సాగర్ నుంచి ఘన్‌పూర్ వరకు 3600 ఎంఎం డయా భారీ పైపు లైన్ నిర్మించనున్నారు.

అంతే కాకుండా ఘన్‌పూర్, శామీర్‌పేట వద్ద 780 ఎంఎల్‌డీల సామర్థ్యంతో నీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మిస్తారు. ఘన్‌పూర్ నుంచి మ-త్తంగి వరకు పంపింగ్ మెయిన్ నిర్మాణంతో పాటు.. ఇతర పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో ఈ ప్రాజెక్టు నిర్మా ణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

# అమెరికాలో బిజీగా సీఎం రేవంత్

(మొదటిపేజీ తరువాయి)



ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని ప్రకటించారు. ఈ కంపెనీ విస్తరణ బ్యాంకింగ్, ÷నాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సురెన్స్ రంగంలో హైదరాబాద్ పే కొత్త ఆవిష్కరణ కేంద్రంగా నిలబెడుతుందని అన్నారు. సాంకేతిక వృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది. ప్రత్యేకంగా డేటా మేనేజ్మెంట్, డేటా స్ట్రాటజీలో ఈ కంపెనీకి గుర్తింపు ఉంది. హైదరాబాద్ ఆఫీసు విస్తరణతో రాష్ట్రంలో మరింత మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గ్లోబల్ టెక్ కంపెనీలకు ప్రధాన గమ్య స్థానంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి. ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది. డీఈ షా గ్రూప్, బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్సీసియం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది.

# తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల

## ఆందోళన కలిగిస్తోందంటూ కేటీఆర్ పోస్ట్

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణలో ఐటీ ఎగుమతుల తరుగుదల ఆందోళన కలిగిస్తున్నట్లు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన ఆరేడేళ్లలో తెలంగాణలో ఐటీ ప్రగతి గణనీయంగా సాగిందని ఆయన గుర్తు చేశారు. ఐటీ ఉద్యోగాల కల్పనలో, ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ గొప్పగా సాగిందని, కానీ ప్రస్తుత పరిణామాలు ఆందోళనకంగా మారుతున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. తన సోషల్ విరీడియా ఎక్స్ అకౌంట్‌లో ఆయన ఈ విషయాన్ని వెల్లడిరచారు. తాజాగా రిలీజ్కెన ఐటీ ట్రెండ్స్‌ను ప్రస్తావిస్తూ.. బీఆర్‌ఎస్ నేత కేటీఆర్.. తన పోస్టులో ఓ గ్రాఫ్‌ను కూడా ప్రజెంట్ చేశారు. తెలంగాణ ఐటీ ఎగుమతులు తగ్గడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. మరీ ఆందోళన కరమైన విషయం ఏంటంటే.. కొత్త ఐటీ ఉద్యోగాల కల్పన పడిపోయిందని, 2022-23 సంవత్సరంతో పోలిస్తే ఆ ఉద్యోగాల నియామకాలు మూడో వంతు పడిపోయినట్లు ఆయన వెల్లడిరచారు. ఐటీ ఎగుమతుల్లో జరిగిన తరుగుదలపై కేటీఆర్ తన ట్వీట్‌లో కొన్ని గణాం కాలను ప్రచురించారు. 2022-23 సంవత్సరంలో తెలంగాణలో 57,706 కోట్ల ఐటీ ఎగుమతులు జరిగాయని, కానీ 2023-24లో కేవలం 26,948 కోట్ల ఎగుమతులు మాత్రమే జరిగినట్లు కేటీఆర్ తెలిపారు. ఇక ఐటీ లాయిమ్మెంట్ గ్రోత్ గణాంకాలను కూడా ప్రజెంట్ చేశారు. 2022-23 కాలంలో 1,27,594 కొత్త ఉద్యోగాలను తెలంగాణలో సృష్టించారని, కానీ 2023-24 కాలంలో కేవలం 40,285 కొత్త ఉద్యోగాలను మాత్రమే కల్పించినట్లు ఆయన ఆరోపించారు. హైదరాబా ద్ నగరంతో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఐటీ రంగం కీలకమైందని, బీఆర్‌ఎస్ పాలన సమయంలో ఐటీ రంగం అసాధారణ ప్రగతిని చవిచూసిందన్నారు. గత తెలంగాణ సర్కారు ఎన్నో ప్రగతిశీల పథకాలను అమలు చేసిందని, టీఎస్‌ఐపాస్ లాంటి పథకాలతో ఐటీ ప్రగతి గణనీయంగా సాగిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీ రంగారన్ని విస్మరిస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. ఐటీతో పాటు ఐటీఈఎస్ రంగాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఆయన కాంగ్రెస్ సర్కారును కోరారు. ఐటీ పరిశ్రమలకు ఉపయుక్తంగా ఉండే విధానాలను కొనసాగించాలని కేటీఆర్ తన ట్వీట్‌లో కోరారు. ప్రస్తుతం ఉన్న ఇన్వెస్టర్లకు మద్దతు ఇవ్వాలని, కొత్త రకమైన పెట్టుబడులను ఆకర్షించాలని తెలిపారు. యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టార్ట్ అప్‌లకు అన్ని రకాలుగా సపోర్ట్ ఇవ్వాలని కేటీఆర్ చెప్పారు. మౌలిక సదుపాయాలను నిరంతరాయంగా అప్‌గ్రేడ్ చేస్తూ ఉండాలని, శాంతి భద్రతలను కఠినంగా అమలు చేస్తే.. రాష్ట్రంలో ఐటీ రంగం సమగ్రమైన వృద్ధి సాధిస్తుందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీకి చెందిన రెండు రంగాలపై ఫోకస్ పెట్టాలని కోరారు. ఐటీ ఎగుమతులు, ఐటీ ఉద్యోగాల కల్పనలో ప్రస్తుతం సర్కారు వెనకబడి పోయిందని, ఈ రెండిరటిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని కేటీఆర్ తన ఎక్స్ అకౌంట్‌లో తెలిపారు.

# రుణమాఫీ అందని వారు ఫిర్యాదు చేయొచ్చు

- ఆగస్ట్ 15 కల్లా రెండు లక్షల రుణం మాఫీ
- బీఆర్ఎస్ రాజకీయ విమర్శలను పట్టించుకోం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**ఖైరతాబాద్, ప్రజానావ:** గతంలో రుణమాఫీ సరిగా జరగలేదన్న భావన రైతుల్లో ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మి రుణమాఫీ చేయాలని గత ప్రభుత్వం ఆలోచించిందని విమర్శించారు. సచివాలయంలో నిర్వహించిన విరీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు సరైన పద్ధతిలో రుణమాఫీ చేయకపోయినప్పటికీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రం విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ద్వారా రాజకీయ లబ్ది పొందలేరని వ్యాఖ్యానించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తోంది. ఎన్ని కష్టాలున్నా ఈ అంశంలో ముందుకెళ్తున్నాం. ప్రతిపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారు. గత ఐదేళ్లలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేస్తున్నాం. మూడు విడతల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. పాస్‌బుక్ లేకపోయినా.. తెల్లకార్డు ద్వారా రుణమాఫీ చేస్తున్నాం. రుణాలు మాఫీ కాకపోయినా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సాంకేతిక కారణాల వల్ల 30 వేల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు. పొరపాట్లు సరిచేసి అర్హులందర్నీ రుణ విముక్తుల్ని చేస్తాం. ఆగస్టు 15న రూ.2 లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమాన్ని వైరాలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ కొనసాగుతోందని తుమ్మల వెల్లడించారు. రుణమాఫీ రైతులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు. ఆగస్టు 14న లక్షన్నర నుంచి 2 లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తామని చెప్పారు. 2 లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇంత వరకు ఏ రాష్ట్రం పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్న అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతులు అధికారులకు ఫిర్యాదు చేయొచ్చని చెప్పారు. రుణమాఫీ కానీ రైతులు వివరాలు ఇవ్వాలని సూచించారు. రుణమాఫీలో టెక్నికల్ ఇష్యూ ఉంటే క్లియర్ చేస్తామని చెప్పారు.కేంద్రప్రభుత్వం కూడా రైతుల్నిపట్టించు కోలేదన్నారు తుమ్మల. రైతు చట్టాలతో కేంద్రం ఇబ్బంది పెట్టిందన్నారు. కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. రైతుల పేరు విరీద బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు తుమ్మల. రుణమాఫీపై కూడా కొందరు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అన్ని వ్యవస్థలను బీఆర్ఎస్ సర్వనాశనం చేసిందన్నారు. 2022లో ఎన్నికల ముందు భూములు అమ్మి రుణమాఫీ చేశారని చెప్పారు. గత సర్కార్ రుణమాఫీ పేరుతో రైతుల్ని ముంచిందన్నారు తుమ్మల. రైతు బీమా స్కీంను కంటిన్యూ చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్ పనికి మాలిన రాజకీయాలు బంద్ చేసుకోవాలని సూచించారు తుమ్మల.

# తెలంగాణలో రెండు రోజులు భారీ వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగా, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. హైదరాబాద్‌లో ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుంది.. పలుచోట్ల మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, వనపర్తి, మెదక్, నల్గొండ, వరంగల్, సిద్దిపేట, మహబూబాబాద్, కొత్తగూడెంతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా కొణిజెర్లలో 148 మిల్లీమీటర్లు, తల్లాడలో 120 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ పేర్కొంది.

# ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

## మాది చేతల ప్రభుత్వం అన్న ఉత్తమ్

**సూర్యాపేట, ప్రజానావ:** మాది మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇచ్చిన హావిరీలను అమలు చేస్తున్న ఘనత తమదేనని అన్నారు. రైతురుణమాఫీ ఓ పెద్ద నిర్ణయమని అన్నారు. గతంలో బిఆర్ఎస్ దీనిని అమలు చేయలేక చతికిల పడిరదన్నారు. సూర్యాపేట జిల్లాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించారు. హుజూర్ నగర్ లో 2వేల 160 డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించారు. మాది మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం అన్న మంత్రి .... నియోజకర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఐటీఐ కాలేజీ నిర్మాణానికి భూమి పూజ చేసిన తరువాత ఆయన క్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ.. షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. హుజూర్ నగర్ లో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం పరిశీలనలో ఉందని తెలిపారు. 2009లో ఆయన గృహనిర్మాణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నియోజవర్గంలో హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేసి 2 వేల 160 ఇళ్ల నిర్మాణ పనులను 70 శాతం పూర్తి చేశామన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వ మిగిలిన వర్క్ పూర్తి చేస్తామని చెప్పి పేదలను అన్యాయం చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ? ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత రూ. 75 కోట్ల రూపాయిలతో హౌసింగ్? కాలనీ నిర్మాణ పనులు చేపట్టామన్నారు. 2025 జనవరి నాటిని ఇండ్ల నిర్మాణం పూర్తిచేసి పేదలకు ఇస్తామన్నారు.

# జయశంకర్ సార్‌కు బిఆర్ఎస్ నివాళి

## గత స్మృతులను నెమరేసుకున్న నేతలు

**ఖైరతాబాద్, ప్రజానావ:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితాన్ని ధారబోసారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ భావజాల వ్యక్తికి సార్ చేసిన కృషి అనిర్వచనీయమని చెప్పారు. స్వరాష్ట్ర సాధనలో దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామ-రమని, స్ఫూర్తి మరచిపోలేనిదని తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయనకు కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. పుట్టుక విరీది.. చావు విరీది.. బతుకంతా తెలంగాణది అని కీర్తించారు. సార్ అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్ర పోరాటం సాగిందని, రాష్ట్ర ప్రగతి ప్రస్థానం కొనసాగుతున్నదని చెప్పారు. పుట్టుక విరీది.. చావు విరీది.. బ్రతుకంతా తెలంగాణది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారబోసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మా ఘన నివాళులు. తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి జయశంకర్ సార్ చేసిన కృషి అనిర్వచనీయం. స్వరాష్ట్ర సాధనలో ఒక దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామరమైనది.. వారి స్ఫూర్తి మరిచిపోలేనిది. సార్ అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్ర పోరాటం.. తెలంగాణ ప్రగతి ప్రస్థానం. జోహార్ జయశంకర్ సార్! జై తెలంగాణ అని కేటీఆర్ ట్వీట్ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ స్వరాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంతకర్త, ఉద్యమ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన మహనీయులని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో, కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో జయశంకర్ సార్‌ది ప్రత్యేక స్థానమని వెల్లడిరచారు. జయహో జయశంకర్ సర్.. పిడికిలెత్తి పలుకుతోంది తెలంగాణ జోహార్ అంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇక జయశంకర్ సార్ జయంతిని హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి మండలిలో బీఆర్ఎస్ ఎల్పీ నేత మధుసూదనా చారి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పార్టీ నేతలు దేవీ ప్రసాద్, వాసుదేవ రెడ్డి తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.



## బంగ్లాదేశ్ పరిస్థితులపై
# కన్నేసి ఉంచాం

- ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నాం
- మానవతా దృక్పథంతో హసీనాకు ఆశ్రయం
- అఖిలపక్షంలో జయశంకర్ వెల్లడి

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అస్థిర పరిస్థితులను కేంద్రం నిశితం గా గమనిస్తోంది. ఈ క్రమంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. అక్కడి పరిణామా ల గురించి విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్.. పార్టీల నేతలకు వివరించారు. భారతీయుల్ని తరలించేంత ప్రమాదకరంగా అక్కడి పరిస్థితు లు లేవని వెల్లడించారు. 'భారతీయులను తరలించేంతగా బంగ్లాదేశ్‌లోని పరిస్థితులు ప్రమాదకరంగా లేవు. కానీ అక్కడి పరిస్థితుల్ని అత్యంత అప్రమత్తతతో గమనిస్తున్నాం. బంగ్లాదేశ్‌లో 12-13 వేల మంది భారతీ-యులున్నారు. పొరుగుదేశంలో ఉన్న మన ప్రజల భద్రత విషయమై అక్కడి ఆర్మీతో టచ్‌లో ఉన్నాం' అని మంత్రి వెల్లడించారు. అలాగే ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాతో భారత ప్ర భుత్వం మాట్లాడిందన్నారు. మానవత్వ చర్యలో భాగంగానే ఆమెకు భారత్‌లో ఆశ్రయం ఇచ్చామని చెప్పారు. భవిష్యత్‌పై నిర్ణయం తీసు కోవడానికి ఆమెకు కొంత సమయం కావాలని భావిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. షేక్ హసీనాను గద్దె దింపడం వెనక విదేశీ కుట్ర ఏమైనా ఉ ందా..? అని ప్రశ్నించారు. దీనిపై ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుంద ని మంత్రి బదులిచ్చారు. 'అయితే, పాకిస్థాన్ దౌత్యవేత్త ఒకరు ఆందోళనలకు మద్దతుగా తన పిక్‌ను మార్చుకున్నారు' అని సమాధానం ఇవ్వ డం గమనార్హం. ఇదిలాఉంటే.. హసీనా తన పదవికి రాజీనామా చేసి, దేశం వదిలి వెళ్లిపోవ డం వెనక అమెరికా హస్తం ఉందనే అనే అను మానాలు వ్యక్తమవుతున్నాయి. ఈమే రకు ఆమె కొన్ని నెలల క్రితం నర్మగర్భంగా సంకేతాలిచ్చా రనే ప్రచారం జరుగుతోంది. ఆమె ప్రభుత్వానికి అమెరికాతో సత్సంబంధాలు లేకపోవడాన్ని దీనికి ప్రధాన కారణమనే భావిస్తున్నారు.

## న్యాయవాదుల తీరుపై
# సీజేఐ అసహనం

- ఎంత ఒత్తిడితో పని చేస్తున్నామో గమనించారా
- అందరూ తమ కేసులే ముందంటే ఎలా అని ప్రశ్న



**న్యూఢిల్లీ:** న్యాయవాదులపై సీజేఐ చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు సుప్రీంకోర్టు న్యాయ వాదులపై ప్రధాన న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కోర్టులు, న్యాయ మూర్తులపై ఎంత ఒత్తిడి ఉందో కనీసం అర్థం చేసుకోవాలని సీజేఐ అన్నారు. న్యాయ వాదులు ఒక రోజు సీజేఐ స్థానంలో కూర్చుంటే ఎంత ఒత్తడితో పని చేస్తున్నామో అన్న విషయం తెలుస్తుందని చంద్రచూడ్ అన్నారు. ఒక్కరోజు తమ స్థానంలో కూర్చుం టే.. మళ్లీ జీవితంలో ఆ స్థానంలోకి రాకుండా పారిపో తారని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో పలువురు న్యాయవాదుల తీరుపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరూ తమ కేసు ముందుగా విచారణ చేపట్టాలని కోరుతున్నారు గానీ.. న్యాయమూర్తుల మీద ఉన్న ఒత్తిడి ని ఎవరూ పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే వర్గానికి చెందిన ఎమ్మెల్యే లపై అనర్హత వేసేందుకు స్పీకర్ నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ శివసేన (యూబీటీ) సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖ లు చేసింది. అయితే, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీ పిస్తున్న నేపథ్యంలో దీనిపై ముందస్తు విచారణ చేపట్టాలని కౌన్సిల్ ధర్మాసనానికి అభ్యర్థించింది. అయితే, దీనికి సంబంధించిన పత్రాలు అందించేందుకు సమయం కావా లని ప్రతివాదులు కోరడంతో వచ్చే వారానికి వాయిదా వేసింది. దీంతో పిటిషనర్ తరఫు న్యాయబృందం అభ్యం తరం వ్యక్తంచేసింది. అంతకంటే ముందుగానే పిటిషన్‌ను విచారించాలని కోరింది. దీంతో సీజేఐ జస్టిస్ డి.వై.చంద్ర చూడ్ ఆగ్రహానికి గురయ్యారు. ముంబై చెంబూర్ కాలేజీలో విద్యార్థినిలు బురఖా, హిజాబ్ రద్దు చేసిన వ్యవహారంపై విచారణ సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్కరూ తమ కేసు ముందుగా విచారణ చేపట్టాలని కోరు తున్నారని... కానీ న్యాయమూర్తుల మీద ఉన్న ఒత్తిడిని ఎవరూ పట్టించుకునే పరిస్థితుల్లో లేరని తెలిపారు. ప్రతి ఒక్క పిటిషన్‌పై విచారణ చేస్తామని.. దానికి ఒక తేదీని ఇస్తామన్నారు. ఆ విషయాన్ని అర్థం చేసుకోవాలి కానీ న్యాయమూర్తులను, కోర్టును శాసించవద్దు అని జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. దీనిపై కొందరు విద్యార్థులు బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. జోక్యం చేసుకోవడానికి నిరా కరించింది. న్యాయమూర్తులు ఎఎస్ చందూర్కర్, రాజేష్ పాటిల్‌లతో కూడిన డివిజన్ బెంచ్ కళాశాల తీసుకున్న నిర్ణయంలో జోక్యం చేసుకోబోమని తెలిపారు. విద్యార్థులు హిజాబ్, నఖాబ్, బుర్కా, స్టోల్స్, క్యాప్‌లు, బ్యాడ్జీలు ధరిం చరాదని డ్రస్ కోడ్ విధిస్తూ చెంబూర్ ట్రాంబే ఎడ్యుకేషన్ సొసైటీ ఎన్‌జీ ఆచార్య, డీకే మరాఠే ఆదేశాలు జారీ చేశారు.

ఈ ఆదేశాలను సవాలు చేస్తూ విద్యార్థులు ఈ నెల ప్రారంభంలో ముంబై హైకోర్టును ఆశ్రయించారు. తమ మతాచారాలను పాటించడం తమ ప్రాథమిక హక్కు అని కానీ చెంబూర్ ట్రాంబే కాలేజ్ నిర్ణయం దీనికి విరుద్ధ మని పిటిషనర్లు పేర్కొన్నారు. నఖాబ్, బుర్కా, హిజాబ్‌లపై ఉన్న పరిమితిని ఉపసంహరించుకోవాలని వారు మొదట కళాశాల యాజమాన్యాన్ని, ప్రిన్సిపాల్‌ను అభ్యర్థించారు. అయితే కాలేజీ యాజమాన్యం మాత్రం వివక్ష లేకుండా పౌరులందరికీ విద్యను అందించాలనే స్ఫూర్తిని పెంపొం దించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. బాంబే హైకోర్టు జోక్యం చేసుకోవడానికి నిరాకరించడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## ఆందోళనల మాటున
# హిందూ ఆలయాల ధ్వంసం

### బంగ్లా ఘటనలపై సర్వత్రా ఆందోళన

**ఢాకా:** ఉద్యోగాల్లో రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరత ఏర్పడింది. ప్రజా ఉద్యమానికి జడిసి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేశారు. దీంతో రంగంలోకి దిగిన ఆర్మీ తాత్కాలిక ప్రభు త్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. కాగా, రిజర్వేషన్ల ఆందోళనల మాటున దేశం లో హిందూ ఆలయాలపై దుండగులు దాడుల కు పాల్పడుతున్నారు. ఇందులో భాగంగా ఖు ల్నా డివిజన్‌లోని మెహర్‌పూర్‌లో ఉన్న ఇస్కాన్ టెంపుల్‌పై దాడిచేశారు. ఆలయాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు.. విగ్రహాలను పగులగొట్టారు. ఆ ప్రతిమలను కాల్చివేశారు. దేశంలో కొన్ని రోజులుగా కొనసాగుతున్న అల్ల ర్లు పతాక స్థాయికి చేరడంతో ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు ఆమె చేసిన ప్రయ త్నానికి వ్యతిరేకంగా మొదలైన ఉద్యమం చివర కు ఆమెనే గద్దె దింపింది. ప్రపంచంలోనే ఎక్కు వ కాలం ప్రభుత్వాధినేతగా పనిచేసిన మహిళ గా ఘనత వహించిన హసీనా ప్రజా ఉద్యమాని కి జడిసి పదవిని వదులుకున్నారు. ఎన్నికల్లో తిరుగులేని ప్రజాతీర్పుతో అధికారంలోకి వచ్చి న ఆరు నెలల్లోనే అవమానకర రీతిలో దేశాన్ని వీడి పరారయ్యారు. భారత్ చేరుకున్న ఆమె మరికొన్నిరోజుల పాటు ఇక్కడే ఉండనున్నట్లు తెలుస్తున్నది. రాజకీయ శరణార్థిగా యూకే ఆశ్రయం కోరినట్లు తెలుస్తున్నది. దీనిపై యూ కే ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే అక్కడికి వెళ్లనున్నారు. కాగా, రహస్య ప్రదేశంలో ఉన్న హసీనాను.. జాతీయ భద్రతా సలహాదారు అజీత్ దోభాల్ కలిశారు.



# జయశంకర్ సార్‌కు బీఆర్ఎస్ నివాళి

### గత స్మృతులను నెమరేసుకున్న నేతలు

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ తన జీవితాన్ని ధారబోసారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలం గాణ ఉద్యమ భావజాల వ్యక్తికి సార్ చేసిన కృషి అనిర్వ చనీయమని చెప్పారు. స్వరాష్ట్ర సాధనలో దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామరమని, స్ఫూర్తి మరచిపో లేనిదని తెలిపారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయనకు కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. పుట్టుక మీది.. చావు మీది.. బతుకంతా తెలంగాణది అని కీర్తించారు. సార్ అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్ర పోరాటం సాగి ందని, రాష్ట్ర ప్రగతి ప్రస్థానం కొనసాగుతున్నదని చెప్పారు. పుట్టుక మీది.. చావు మీది.. బ్రతుకంతా తెలంగాణది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారబోసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మా ఘన నివాళులు. తెలం గాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి జయశంకర్ సార్ చేసిన కృషి అనిర్వచనీయం. స్వరాష్ట్ర సాధనలో ఒక దిక్సూచిగా నిలిచిన వారి కీర్తి అజరామరమైనది.. వారి స్ఫూర్తి మరిచిపోలేనిది. సార్ అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్ర పోరాటం.. తెలంగాణ ప్రగతి ప్రస్థానం. జోహార్ జయశం కర్ సార్! జై తెలంగాణ అని కేటీఆర్ ట్వీట్ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ స్వరాష్ట్ర స్వాప్నికుడు, సిద్ధాంతకర్త, ఉద్యమ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన మహనీయులని చెప్పారు. ఆయన చూపిన మార్గంలో, కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సాకారమైం దన్నా రు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో జయశంకర్ సార్‌ది ప్రత్యేక స్థానమని వెల్లడించారు. జయహో జయశంకర్ సర్.. పిడికిలెత్తి పలుకుతోంది తెలంగాణ జోహార్ అంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇక జయశంకర్ సార్ జయంతిని హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి మండలిలో బీఆర్ఎస్ ఎల్పీ నేత మధుసూదనా చారి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, పార్టీ నేతలు దేవీ ప్రసాద్, వాసుదేవ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

## వారణాసిలో కుప్పకూలిన
# రెండు ఇళ్లు

### ఓ మహిళ మృతి.. శిథిలాల కింద మరో ఏడుగురు

**వారణాసి:** ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న కాశీ విశ్వనాథ ఆలయం సమీపంలో మంగళవారం ఉ దయం రెండు ఇళ్లు కూలిపోయాయి. ఈ ఘటనలో ఓ మహిళ మృతి చెందగా.. మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీ సులు, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డీ ఆర్ఎఫ్), వైద్యులు, డాగ్ స్క్వాడ్‌తో కూడిన బందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న 8 మం దిని బయటకు తీశారు. తెల్లవారుజామున 3గంటలకు ఒక ఇళ్లు కూలిపోగా..ఆ వెంటనే దాని పక్కనున్న మరో ఇళ్లు కుప్పకూలినట్టు స్థానికులు తెలిపారు. ప్రమాదం తర్వాత మైదాగిన్, గొదొలియా నుంచి కాశీ విశ్వనాథ ఆలయానికి వెళ్లే రహదారిని మూసివేశారు. నగరంలో భారీ వర్షం కారణంగానే ఇళ్లు కూలిపోయా యని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై సీఎం యోగీ ఆధిత్య నాథ్ స్పందించారు. క్షతగాత్రులకు మె-రుగైన చికిత్స అందించాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో నేలమ ట్టం అయ్యాయి. ఇళ్లు కూలిపోయామని సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. సహాయక చర్యల్లో ఆరోగ్యశాఖ, డాగ్ స్క్వాడ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పాల్గొన్నాయి. చౌక్ పోలీస్ స్టేషన్ ఏరియాలో గల ఖొవా గలిలో ఉన్న రెండు గృహాలు ఒక్కసారిగా కూలిపోయాయి. అర్ధరాత్రి సమయం కావడంతో ఇళ్లలో ఉన్నవారు గాఢ నిద్రలో ఉన్నారు. శిథిలాల కింద ఎనిమిది మంది చిక్కుకున్నా రని ప్రాథమికంగా అధికారులు వివరించారు. వారిలో ఓ పోలీసు కానిస్టేబుల్ కూడా ఉన్నారు. ముగ్గురిని శిథిలాల నుంచి బయటకు తీశారు. వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మరో ఐదుగురు శిథిలాల కింద ఉన్నారు. వారిని వెలికితీసే ప్రయత్నా లు జరుగుతున్నాయి. ఇంకా ఎవరైనా చిక్కుకొని ఉ న్నారా అని పరిశీలిస్తున్నారు. ఇళ్లు కూలిపోవడానికి గల కారణాలు తెలియరాలేదు.




# సాగర్‌కు కొనసాగుతున్న కృష్ణమ్మ వరద

### 22 గేట్లు ఎత్తి నీటి విడుదల చేసిన అధికారులు

**నల్లగొండ, ప్రజానావ:** నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నది. దీంతో అధి కారు లు 22 గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చిన ట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ కు 3,00,995 క్యూసెక్కుల వరద వస్తు న్నది. అతే మొత్తం కిందికి వెళ్తున్నది. క్రస్ట్ గేట్ల ద్వారా 2,55,296, ఎడమ కాలువ ద్వారా 7601 క్యూసెక్కులు, కుడి కాలువకు 7878, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,420, ఏఎమ్మార్ ప్రాజెక్టుకు 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నా రు. ఇక ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులుకాగా, ప్రస్తుత నీటి మట్టం 585.30 అడుగుల వద్ద నీరు ఉన్నది. జలాశయంలో గరిష్ట నీటినిల్వ 312.50 టీఎంసీలు. ఇప్పుడు 298.30 టీ ఎంసీల నీరు నిల్వ ఉన్నది. సాగర్ నుంచి భారీగా వరద ది గువకు వెళ్తుండటంతో సూర్యాపేటలోని పులి చింతల ప్రాజెక్టు క్రమంగా నిండుతున్నది. ప్రా జెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా, ఇప్పుడు 142.71 అడుగులుగా ఉన్నది. 45.77 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాని కి 10.65 టీఎంసీలున్నాయి. ప్రాజెక్టుకు 74, 443 క్యూసెక్కుల వరద వస్తుండగా, 25,676 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు.

# మరోమారు అస్వస్థతకు గురైన అద్వానీ



**న్యూఢిల్లీ:** భాజపా సీనియర్ నేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కే ఆడ్వాణీ మరోమారు అనారోగ్యానికి గుర య్యారు. మంగళవారం ఆయనను దిల్లీలోని అపోలో ఆసు పత్రిలో చేర్చినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ప్రస్తు తం ఆయన పరిస్థితి నిలకడగా ఉందని, వైద్యుల పర్యవే క్షణలో ఉన్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. 96 ఏళ్ల ఆడ్వాణీ వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. జూన్ చివర్లో కూడా ఆయన అస్వస్థతకు గురవడంతో ఎయిమ్స్‌లో చేర్చారు. యూరాలజీ వైద్యులు ఆయనకు చి కిత్స అందిం చారు. ఆ తర్వాత జులై మొదటివారంలో మరోసారి అనారో గ్యానికి గురవడంతో అపోలో ఆసుపత్రి లో రెండు రోజుల పాటు చికిత్స తీసుకున్నారు. నవంబరు 8న అవిభక్త భారత్ లోని కరాచీలో జన్మించిన ఆడ్వాణీ సు దీర్ఘకాలం పాటు భా జపాలో పనిచేసి రాజకీయ కురువృద్ధు డిగా పేరుగాంచారు.



# ఫలించని ప్రయత్నం

- అర్ధరాత్రి రాజన్న ఆలయ ఉద్యోగుల బదిలీ
- 17ఏళ్ల తర్వాత చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగం

**వేములవాడ, ప్రజానావ:** వేములవాడ రాజన్న ఆలయంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అధిక సంఖ్యలో ఉద్యోగులను మంగళవారం బదిలీ చేశారు. మొత్తం 28 మందిని రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు కేటాయించారు. ఈ మేరకు వారికి ఆలయ ఈవో కొప్పుల వినోద్ రెడ్డి రిలీవ్ ఆర్డర్లు అందజేశారు. ఏళ్లుగా తిష్ట వేశారన్న ఆరోపణలు 17 ఏళ్ల తర్వాత ఆలయ ఉద్యోగుల బదిలీకి చర్యలు తీసుకున్నారు. ఏళ్లుగా ఇక్కడే తిష్ట వేశారన్న ఆరోపణల నేపథ్యంలో దేవాదాయశాఖ రాష్ట్రంలోని అన్ని దేవాలయాల ఉద్యోగులు సీనియారిటీ జాబితా తెప్పించుకొని, బదిలీ చేసింది. రాష్ట్రంలోని దేవాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగుల బదిలీలను ఆపేందుకు ఉద్యోగ సంఘాలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఉద్యోగుల వ్యూహాలూ పని చేయలేదు. గత నెల 3న హైదరాబాద్‌లో కౌన్సెలింగ్ నిర్వహించి, ఈ నెల 5న అర్ధరాత్రి బదిలీ చేస్తూ ఆయా దేవాలయాల ఈవోలకు మెయిల్ పంపించారు. దీంతో చేసేది లేక ఉద్యోగులు తమ బదిలీ ఉత్తర్వులను తీసుకొని, రిలీవ్ అయ్యారు.

### బదిలీ అయినవారు వీరే..

ఏఈవోలు సంకెపల్లి హరికిషన్ భద్రాచలం, ప్రతాప నవీన్ యాదగిరిగుట్టకు, ఇంజినీరింగ్ ఏఈ టి.రామేశ్వర్రావు, యాదగిరిగుట్టకు, పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు కొమురవెల్లికి, కె.నటరాజ్‌యా దగిరిగుట్టకు, గుండి హరిహరనాథ్ కొండగట్టుకు, జె.లక్ష్మణ్ రావు బాసరకు, గోలి శ్రీనివాస్ యాదగి రిగుట్టకు, నాగుల మహేశ్ యాదగిరిగుట్టకు, వి.అరుణకుమార్, భద్రాచలం ఆలయాలకు బదిలీ అయ్యారు. సీనియర్ అసిస్టెంట్లు పత్తిపాక శ్రీని వాస్ను యాదగిరిగుట్టకు, ఈ. భూపతిరెడ్డిని కొండగట్టుకు, పచునూరి రాజేందరు యాదగిరిగుట్టకు, ముదుగంటి రవీందరు యాదగిరిగుట్టకు, సీహెచ్. రాజేందరన్ను బాసరకు, సంకెపల్లి పవనకుమార్ను యాదగిరిగుట్టకు, ఆర్.రమేశ్ను యాదగిరిగుట్టకు, సీహెచ్.అశోక న్ను కొండగట్టు దేవస్థానాలకు కేటాయించారు. జూనియర్ అసిస్టెంట్లు సీహెచ్.శ్రీనివాసు బాసరకు, నక్క తిరుపతిని యాదగిరిగుట్టకు, కె.నగేశ్ రాజును యాదగిరిగుట్టకు, ఎల్.రాజేందరు యాదగిరిగుట్టకు, తూము శ్రీనివాస్ను కొండగట్టుకు, సీహెచ్. లింగయ్యను యాదగిరిగుట్టకు, టి. రవిని కొండగట్టుకు, ఎస్.నాంపల్లిని కొండగట్టుకు, బి.శివరాంను భద్రాచలం, కె.రాములును కొండగట్టుకు బదిలీ చేశారు.

### కొత్తగా నియమితులైనవారు వీరే..

నూతన ఏఈవోలుగా జి.రమేశా బాబు, జి.శ్రవణకుమార్ (యాదగిరిగుట్ట), ఇంజినీరింగ్ డీఈగా మహిపాల్(యాదగిరిగుట్ట), పర్యవేక్షకులుగా ఆర్.విజయ్కుమార్, వి.వెంకటప్రసాద్, శ్రీలత, జి.అశోక్, ఎ.రాజబాబు (యాదగిరిగుట్ట), జి.శ్రీనివాసశర్మ(కొమురవెల్లి), కె.సంజీవరావు(బాసర), సీనియర్ అసిస్టెంట్లుగా ఈ.శంకర్, ఎం.లక్ష్మీనర్సయ్య, వి.శ్రీకాంత్, ఎం.స్వామి, ఎం.నరసింహ(యాదగిరిగుట్ట), టి.రాజేశ్వరావు, ఎన్.లతాదేవి(కొండగట్టు), డి.విలాస్ (బాసర) నియమితులయ్యారు. జానియర్ అసిస్టెంట్లుగా ఎస్.అమరేందర్ సింగ్, కె.సింహాచారి, ఎ.నరేందర్, వి.పరమేశ్, జి.లక్ష్మణ్, పి.లక్ష్మీనరసింహ (యాదగిరిగుట్ట), పీవీకేవీ.సత్యనారాయణ(భద్రాచలం), కె.సంపత్కుమార్, బి.లక్ష్మారెడ్డి, ఎన్.సత్యనారాయణ(కొండగట్టు), ఎ.పద్మ (బాసర) విధుల్లో చేరనున్నారు.

# ఘనంగా జయశంకర్ సార్ జయంత్యుత్సవాలు

**సిరిసిల్ల, ప్రజానావ:** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ జయంత్యుత్సవాలను మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా 17వ పోలీస్ బెటాలియన్ సర్దాపూర్ లో ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ ఎస్. శ్రీనివాస రావు జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు చేసి, దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి వివరించిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



### జయశంకర్ సార్‌కు నివాళి


తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని అదనపు ఎస్పీ చంద్రయ్య అన్నారు. ప్రొ. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది జయశంకర్ సార్ చిత్రపటం వద్ద పూలను వుంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు యాదగిరి, మధూకర్, రమేశ్, సీఐ శ్రీనివాస్, ఏఓ పద్మ, కార్యాలయ సూపరింటెండెంట్లు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విదేశాంగ విధానంలో మోదీ సర్కార్ విఫలం

**ప్రియాంక్ ఖర్గే**



**మైసూర్ :** బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభంపై కర్నాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశీ వ్యవహారాల విధానంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ ప్రాంతానికి భారత్ పెద్దన్నలా వ్యవహరించిందని, ఏ దేశంలో ఎలాంటి సంక్షోభం తలెత్తినా సాయం కోసం భారత్ వైపు చూసేవారని దురదృష్టవశాత్తూ ఇప్పుడు చైనా ప్రాబల్యం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది మోదీ ప్రభుత్వ విధానాల వైఫల్యం ఫలితమేనని ఖర్గే పేర్కొన్నారు. కాగా, పొరుగు దేశం బంగ్లాదేశ్ లో నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌కు కేంద్ర మంత్రులు సహా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరయ్యా రు. బంగ్లాదేశ్‌లో సంక్షోభంపై ఈ సమావేశంలో నేతలు చర్చించారు. ఆ దేశంలోని తాజా పరిస్థితుల్ని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ వివరిస్తున్నారు. ఈ సందర్భంగా జైశంకర్‌కు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మూడు కీలక ప్రశ్నల్ని సంధించారు.ఢాకాలో ప్రభుత్వ మార్పిడితో దౌత్యపరమైన పరిణామాలను ఎదుర్కోవడంలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యూహం ఏమైనా ఉందా..? అని కేంద్ర ప్రభుత్వాన్ని రాహుల్ ప్రశ్నించారు. దీనికి కేంద్ర మంత్రి బదులిస్తూ.. ప్రభుత్వ ఏర్పాటుకు జరుగుతున్న పరిస్థితుల్ని కేంద్రం నిశితంగా విశ్లేషిస్తున్నట్లు చెప్పారు. తద్వారా తదుపరి చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. ఇక షేక్ హసీనాను గద్దె దింపేందుకు గత కొన్ని వారాలుగా ఢాకాలో జరిగిన నాటకీయ పరిణామాల వెనుక విదేశీ శక్తుల కుట్ర.. ప్రత్యేకించి పాకిస్థాన్ ప్రమేయం ఏమైనా ఉందా..? అని రాహుల్ ప్రశ్నించారు. దీనిపై ఇప్పుడే ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుందని మంత్రి బదులిచ్చారు. ఈ కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. అయితే, పాకిస్థాన్ దౌత్యవేత్త ఒకరు ఆందోళనలకు మద్దతుగా తన ప్రొఫైల్ పిక్‌ను నిరంతరం మారుస్తున్నారని తెలిపారు.



## బంగ్లాదేశ్ పరిస్థితి ప్రతి నియంతకు ఒక గుణపాఠం

**- ఫరూక్ అబ్దుల్లా**

**శ్రీనగర్:** బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితిపై నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా స్పందించారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితి కేవలం బంగ్లాదేశ్‌కు మాత్రమే కాదని, ప్రతి నియంతకు ఒక గుణపాఠమని ఆయన వ్యాఖ్యానించారు. నియంతృత్వం ఎప్పటికైనా అసంతృప్త జ్వాలలు సెగలుగక్కడానికి కారణమవుతుందని అన్నారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో తీవ్రమైన అనిశ్చితి నెలకొన్నదని, వారి ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నదని, ఆ దేశంలో అంతర్గత పరిస్థితి కూడా అంత బాగా లేదని ఫరూక్ అబ్దుల్లా చెప్పారు. అందుకే అక్కడ రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా విద్యార్థులు లేవనెత్తిన ఆందోళనలను అణచివేయడం అక్కడి సైన్యానికి గానీ, ఇంకెవరికీ గానీ సాధ్యం కాలేదని తెలిపారు.



# గంజాయి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

**వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**

**కోనరావుపేట, ప్రజానావ:** హ్యూమన్ ఇంటెలిజెన్స్ ద్వారా గంజాయిని అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాగాస్వాములు కావాలని ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో కమ్యూనిటీ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ప్రారంభించారు. నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని, సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట ఎస్సై శేఖర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముర్రు పాలతోనే బిడ్డకు ఆరోగ్యం



**కోనరావుపేట, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ సువర్ణ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టించాలని, వాటిలో వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉండి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ విషయాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త నర్మద, ఏఎన్ఎం సరిత, బాలింతలు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, జేడీయూ నేతల నిర్వాకం బయటపెట్టాం

**జేడీయూ నేతలే లక్ష్యంగా డీకే శివకుమార్ విమర్శలు**



**మైసూర్ :** కాంగ్రెస్ జన్ ఆందోళన యాత్రలో బీజేపీ, జేడీయూ నేతలే లక్ష్యంగా కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ విమర్శలు గుప్పించారు. హెచ్‌డీ కుమారస్వామి, బీఎస్ యడియూరప్ప సహా విపక్ష నేతలు గతంలో చేసిన ప్రకటనల వీడియోను ప్రదర్శించారు. తాము రాజకీయ కోణంలోనే ఇలా చేస్తున్నామని కాషాయ నేతలు అనుకోవచ్చని కానీ అది వాస్తవం కాదన్నారు. వారు ఏం మాట్లాడారనేదే తాము చూపామని చెప్పారు. ప్రధాని మోదీ కేవలం అయిదు నిమిషాల్లోనే మేకేదాటు ప్రాజెక్టుకు అనుమ తి ఇచ్చేలా చూస్తానని కుమారస్వామి చెప్పిన విషయాన్ని డీకే శివకుమార్ గుర్తుచేశారు.కుమారస్వామి గురించి యడియూరప్ప ఏం మాట్లాడారు, బీజేపీ, ప్రధానమంత్రిని ఉద్దేశించి కుమారస్వామి ఏం మాట్లాడారనేది తాను చూపా లని అనుకున్నానని చెప్పారు. కాగా, కర్నాటకలో సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అవినీతికి పాల్పడుతున్నదని ఆరోపిస్తూ బీజేపీ-జేడీఎస్ చేపట్టిన ఛలో మైసూర్ పాదయాత్రపై కర్నాటక మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వారు పాదయాత్ర చేయడం లేదని పశ్చాత్తాప యాత్ర చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పాటిల్ మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కర్నాటకలో అవినీతిని ప్రారంభించిందే కాషాయ నేతలని దుయ్యబట్టారు. ఈ విషయంలో తాము ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. బీజేపీ నేతలు తాము చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకే పాదయాత్ర పేరిట హంగామా చేస్తున్నారని మంత్రి డాక్టర్ శరణ్ ప్రకాష్ పాటిల్ ఆరోపించారు. అవినీతిలో నిండా మునిగిన కాషాయ నేతలు తాము అధికారం కోల్పోగానే ఇప్పుడు అవినీతి జరుగుతోందని గగ్గోలు పెడుతున్నారని మంత్రి బీజేపీ నేతలను ఎద్దేవా చేశారు.



## కాలి నడకన తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అల్లు ఫ్యామిలి

**తిరుమల :** టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సతీమణి స్నేహా రెడ్డి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. బన్నీ భార్యగానే కాకుండా తనకంటూ సొంతంగా క్రేజ్ సొంతం చేసుకుంది స్నేహ. ముఖ్యంగా సోషల్ మీడియాలో స్టార్ హీరోయిన్లకు మించి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇన్ స్టా గ్రామ్ లో ఆమె షేర్ చేసే గ్లామరస్ ఫొటోలు, వీడియోలకు నెటిజన్ల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంటుంది. తన ఇద్దరు పిల్లలు అల్లు అర్హ, అల్లు అయాన్ ల పెంపకంలో బిజీగా ఉంటోన్న స్నేహా రెడ్డి మంగళవారం (ఆగస్టు 06) తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. అయాన్, అర్హలతో కలిసి తిరుమల శ్రీవారి ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయాధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పిల్లలతో కలిసి స్వామి వారికి మొక్కులు చెల్లించారు స్నేహా రెడ్డి. దర్శనానంతరం ఆలయ అర్చకులు స్నేహారెడ్డికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు. అంతకు ముందు అల్లు స్నేహ తన కుటుంబ సభ్యులతో కలిసి కాలి నడకన తిరుమలకు చేరుకుంది. మెట్ల మార్గంలో తీసుకున్న కొన్ని ఫొటోలను తన ఇన్ స్టా గ్రామ్ స్టోరీస్ లో షేర్ చేసుకుంది బన్నీ సతీమణి. ఇక స్వామివారి దర్శనం అనంతరం ఆలయం నుంచి బయటకు వచ్చాక అల్లు స్నేహ మీడియా ముందుకు వచ్చినా ఏమి మాట్లాడుకుండానే వెళ్లిపోయారు.



# కొత్త రెవెన్యూ చట్టం బాగుంది

## ట్రెసా రాష్ట్ర సంఘం హర్షం

**ఖైరతాబాద్, ప్రజానావ:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు మేలు చేసేందుకు కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురావడం పట్ల ట్రెసా రాష్ట్ర సంఘం హర్షం వ్యక్తం చేసింది. మంగళవారం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ట్రెసా అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి కే.గౌతమ్ కుమార్, ఉపాధ్యక్షులు బాణాల రాంరెడ్డి, కే.నిరంజన్ రావు, సభ్యులు దేశ్య, రమన్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రెసా ప్రతినిధులు మాట్లాడుతూ.. కొత్త రెవెన్యూ చట్టం అసెంబ్లీలో ముసాయిదా ప్రవేశపెట్టి ప్రజాభిప్రాయం కోరడం చారిత్రాత్మ కమని దీనివల్ల రైతులకు ఎంతో మేలు జరుగు తుందన్నారు. రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కోసం గ్రామ స్థాయిలో రెవెన్యూ ఉద్యోగులను తీసుకువ స్తున్నారనే వార్తల నేపథ్యంలో ఇతర శాఖలకు బాదలయించిన వీఆర్వోలను, వీఆర్ఏలను తిరిగి రెవెన్యూలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కొత్త రెవెన్యూ చట్టంపై త్వరలో ట్రెసా ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహిస్తామని తెలిపారు. అలాగే రెవెన్యూ శాఖలో(9) మంది తహసీల్దార్లకు డిప్యూ టీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించడం పట్ల ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మరింత మంది అర్హత కల్గిన తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులు, డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులు కల్పించాలని కోరారు.



# దివ్యాంగ క్రికెటర్లకు అండగా ఉంటాం

## హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు



**హైదరాబాద్ స్పోర్ట్స్, ప్రజానావ:** దివ్యాంగ క్రికెటర్లకు అన్ని విధాలా హెచ్‌సీఏ అండగా ఉంటుందని, ఆ సంఘం అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు భరోసా ఇచ్చారు. మంగళవారం అత్తాపూర్‌లోని విజయానంద్ గ్రౌండ్స్‌లో జరిగిన దివ్యాంగుల క్రికెట్ టాలెంట్ హంట్ పోటీల ప్రారంభానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మట్లాడారు. సాధారణ క్రికెటర్లకు ఏమాత్రం తీసిపోకుండా దివ్యాంగ ప్లేయర్లు అద్భుతంగా ఆడుతున్నారని ప్రశంసించారు. దివ్యాంగ క్రికెటర్లలో ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తున్న డిఫరెంట్లీ ఏబెల్డ్ క్రికెట్ అసోసియేషన్ హైదరాబాద్ (డీఏసీఏహెచ్) సభ్యులను అభినందించారు. వచ్చే అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో మిగిలిన సభ్యులతో చర్చించి, దివ్యాంగ క్రికెటర్ల శిక్షణ, ఇతరత్రా సదుపాయాల కల్పనలో ఏ విధంగా సాయం చేయవచ్చో ఒక ప్రణాళిక రూపొందిస్తామని జగన్‌మోహన్ రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏ కోశాధికారి సీజే శ్రీనివాసరావు, సీనియర్ క్లబ్ మెంటర్ శ్రీధర్, డీఏసీఏహెచ్ సభ్యుడు సురేందర్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయంలో ప్రొ.జయశంకర్ జయంతి

**వేములవాడ, ప్రజానావ:** రాజన్న ఆలయ చైర్మెన్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి లు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం పాటుపడతామని తెలుపుతూ ఒక విద్యావేత్తగా అనేకమంది జీవితంలో వెలుగులు నింపి, తెలంగాణ రావాలని తపనపడిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, ఏఈ నాగరాజు, గోలి శ్రీనివాస్, ఈఓ సిసి శివ, వంశీ మోహన్ ఉన్నారు.

# రెవెన్యూ శాఖలో పదోన్నతులు కల్పించండి

## మంత్రి పొంగులేటికి డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి





**ఖైరతాబాద్, ప్రజానావ:** రెవెన్యూ శాఖలో అర్హులైన ఉద్యోగులం దరికీ పదోన్నతులు కల్పించాలని డిప్యూటీ కలెక్టర్స్ అసోసి యేషన్ అధ్యక్ష కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ కోరారు. పదోన్నతులు లభించకపోవడంతో ఉద్యోగులు ఏండ్ల తరబడి ఎదురు చూస్తున్నారన్నారు. రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి గ్రామ స్థాయిలో అనుభవం ఉన్న వారికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. రైతులకు మేలు చేసేలా, బలోపే తానికి ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కొత్త ఆర్వోఆర్ చట్టం-2024 ము-సాయిదా చాలా బాగుందని కొనియాడారు. కొత్త ఆర్వోఆర్ చట్టంతో రైతులకు, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ చట్టం దేశంలో ఉత్తమైన చట్టంగా మిగిలిపోతుందన్నారు. దీంతో పాటు ఇటీవల 9 మంది తహశీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించినందుకు కూడా మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సైతం కొత్త ఆర్వోఆర్ చట్టం ముసాయిదాకు అన్ని రకాల సహాయ, సహకారాలు అందించినందుకు సంఘం నేతలను అభినందించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వాహనాల బిల్లులను సైతం త్వరగా మంజూరు చేయాలని మంత్రిని కోరారు. క్షేత్ర స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు చేపట్టే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. గ్రామానికో అధికారిని నియమించే దాంట్లో రెవెన్యూ శాఖలో అనుభవం ఉన్న వారికే అవకాశం ఇస్తే రైతులకు, ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. మంత్రిని కలిసిన వారిలో డిప్యూటీ కలెక్టర్లు బి.గీత, ఎన్.నిర్మల, ఎల్.సుధా, రామ్మూర్తి, వెంకటేశం, జయమ్మ, విశాలాక్షి పాల్గొన్నారు.



## ప్రయివేట్ బస్సులో తరలిస్తున్న బంగారం పట్టివేత

**సంగారెడ్డి, ప్రజానావ:** సంగారెడ్డి జిల్లాలో పోలీసులు భారీగా బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. మునిపల్లి మండలం కంకోల్ టోల్‌ప్లాజా వద్ద జాతీయ రహదారిపై ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో తనిఖీలు చేపట్టిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు సుమారు 4.8 కిలోల బంగారు ఆభరణాలను పట్టుకున్నారు. ముంబయి నుంచి హైదరాబాద్‌కు వీటిని తరలిస్తున్నట్లుగా గుర్తించారు. సరైన పత్రాలు లేకపోవడంతో చంద్రేష్ అనే వ్యక్తి నుంచి ఈ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. బంగారంతో పాటు, దాన్ని తరలిస్తున్న వ్యక్తిని సంగారెడ్డి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## చందుర్తి ప్యాక్స్ కార్యదర్శి సస్పెండ్

**చందుర్తి, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి గంగారెడ్డిని సస్పెండ్ చేసినట్లు జిల్లా సహకార అధికారి బుద్ధ నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి బుద్ధనాయుడు మాట్లాడుతూ చందుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బినామీ రైతుల పేరిట వెలుగులోకి వచ్చిన అవకతవకలపై అసిస్టెంట్ రిజిస్టర్ అరుణ్ జ్యోతి విచారణ చేపట్టగా సంఘ కార్యదర్శి గంగారెడ్డి రైతుల వద్ద నుంచి రూ.32 లక్షలు వసూలు చేసి సంఘానికి జమ చేయకుండా ఆక్రమనకు పాల్పడ్డారని నిర్ధారణ కావడంతో గంగారెడ్డిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

# రోడ్డు నిర్మాణం చేపట్టండి

## జీహెచ్ఎంసీ కమిషనర్‌కు జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వినతి



**ఖైరతాబాద్, ప్రజానావ:** జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్ నగర్‌లోని లోతట్టు ప్రాంతం బాలిరెడ్డి నగర్‌లో భారీ వరద కారణంగా రోడ్డు నడవడానికి వీల్లేకుండా మారింది. వెంటనే కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయమై గతంలోనే ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇచ్చినా ఎటువంటి స్పందన లేదని చెప్పారు. కార్పొరేటర్ వినతిపై జీహెచ్ఎంసీ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఖైరతాబాద్ కమిషనర్ అనురాగ్ జయంతికి ఫోన్ చేసి వెంటనే నూతన రోడ్డు పనులను చేపట్టాలని ఆదేశించడంతో వారు రోడ్డు వేసేందుకు సంబంధించిన టెండర్, అనుమతి పత్రాలను జారీ చేశారు. దీంతో తన వినతిపై వెంటనే స్పందించిన జీహెచ్ఎంసీ కమిషనర్‌తో పాటు ఖైరతాబాద్ కమిషనర్ అనురాగ్ జయంతి, డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, ఏఈ వెంకటేశ్, వర్క్స ఇన్‌స్పెక్టర్ జయచంద్రకు కార్పొరేటర్ వెంకటేశ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ కన్నె ఉమా రమేశ్ యాదవ్, బీజేపీ ఉపాధ్యక్షుడు కన్నె రమేశ్ యాదవ్‌తో కలిసి మోతి మార్కెట్, జమల్ బస్తీ, ఏకే భవన్ లైన్, చప్పల్ బజార్ తదితర ప్రాంతాల్లో తిరుగుతూ వ్యర్థాలు, దోమల వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ దేన్సిల్, సుభాష్ పటేల్, బలవీర్, భీష్మ, సంతోష్, మల్లికార్జున్, బాలాప్రసాద్, రవి యాదవ్, ఎస్ఎఫ్ఏలు, ఈఎఫ్ఏలు పాల్గొన్నారు.

– కాచిగూడ, ప్రజానావ

# డీజీపీ చేతులమీదుగా ప్రశంస పత్రాలు

## ప్రతిభ కనబరిచిన అధికారులకు అభినందన



**ఖైరతాబాద్, ప్రజానావ:** హైదరాబాద్‌లోని రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో డీజీపీ జితేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ అధికారుల సమావేశంలో రాష్ట్ర డీజీపీతో పాటు పోలీస్ ఉన్నతాధికారులు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ హత్య కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడటంలో కృషి చేసిన, కేసు దర్యాప్తు అధికారి ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ప్రశంస పత్రాలను అందించారు. ఇందులో భాగంగా 2020 సంవత్సరంలో హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో అప్పటి స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ ప్రస్తుతం సీసీఆర్‌బీగా పనిచేస్తున్న శ్రీధర్ రావు తో కోర్టులో పోలీస్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజమల్లారెడ్డి ఉన్నారు. మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021 సంవత్సరంలో జరిగిన హత్య కేసులో అప్పటి మడికొండ ఇన్‌స్పెక్టర్ ప్రస్తుతం మామనూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, వాదనలు వినిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డిప్యుటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ సత్యనారాయణ రెడ్డికి, చెన్నారావు పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2016లో జరిగిన హత్య కేసులో అప్పటి నర్సంపేట ఏసీపీ ప్రస్తుతం అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్, అప్పటి చెన్నారావుపేట ఎస్ఐ ప్రస్తుతం తొర్రూర్ ఎస్ఐ జగదీశ్ తోపాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మర్రి వాసుదేవ రెడ్డి లకు డీజీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రాలు అందుకున్న అందుకున్న పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.



## జ్వరంతో యువ రైతు మృతి

**చందుర్తి, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రానికి చెందిన లింగంపల్లి హరీశ్ (27) అనే యువరైతు జ్వరంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతూ ఉండటంతో రక్త కణాలు తగ్గిపోయి, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, నాలుగేళ్ల కూతురు ఉంది. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పవన్‌కల్యాణ్, రవితేజతో మల్టీస్టారర్

## మనసులో మాట బయటపెట్టిన హరీష్ శంకర్

సాధారణ కథకు కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించి తన టేకింగ్‌తో ప్రేక్షకులను అలరించే దర్శకుడు హరీశ్ శంకర్. రవితేజ కథానాయకుడిగా ఆయన దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'మిస్టర్ బచ్చన్' .భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న హరీశ్ శంకర్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. మల్టీస్టారర్ తీయాల్సి వస్తే ఎవరితో తీస్తారని అడగ్గా, పవన్‌కల్యాణ్, రవితేజతో చేస్తానని అన్నారు. ఈ ఇద్దరిలో ఏ ఒక్కరు తెరపై కనిపించినా మాస్ ప్రేక్షకులు విజిల్స్ హోరెత్తిస్తారు. అలాంటిది ఇద్దరు హీరోలు ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే, పూనకాలతో ఊగిపోవడం ఖాయం. ఈ విషయం సామాజిక మాధ్యమాల వేదికగానూ ట్రెండ్ అవుతుండటంతో ఓ ట్వీట్‌కు కూడా హరీశ్ రిప్లై ఇచ్చారు. 'చాలా మంది చాలాసార్లు అడిగారు. అది కార్యరూపం దాల్చాలని ఆశిద్దాం' అన్నారు. అలాగే, మహేశ్‌బాబుతోనూ ఒక సినిమా చేయాలని ఉందని అన్నారు. అది తన చిరకాల కోరిక అని అభిప్రాయపడ్డారు. అలాగే, కొన్ని సందర్భాల్లో దర్శకుడిగా తాను ఫెయిల్ అయి ఉండవచ్చు. కానీ, తన సినిమాల విషయంలో మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఎప్పుడూ ఫెయిల్ కాలేదని హరీశ్ శంకర్ చెప్పుకొచ్చారు. ఇక 'మిస్టర్ బచ్చన్' విషయానికొస్తే, హిందీలో విజయవంతమైన 'రైడ్'కు రీమేక్‌గా దీన్ని తీసుకొస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పాటలు, ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచాయి. రవితేజ నటన, హరీశ్ శంకర్ టేకింగ్‌తో పాటు, భాగ్యశ్రీ బోర్సే అందాలు సినిమాపై అంచాలను పెంచాయి. తొలి సినిమాతోనే సామాజిక మాధ్యమాల వేదికగా యువ హృదయాలను భాగ్యశ్రీ కొల్లగొడుతోంది.



# పోలీస్‌గా విశ్వక్‌సేన్ కొత్త మూవీ




టాలీవుడ్ హీరో విష్వక్ సేన్ వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. రెండు చిత్రాలు సెట్స్‌పై ఉండగా.. తాజాగా మరో ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. విఎస్13 వర్కింగ్ టైటిల్‌తో ఓ పోస్టర్ విడుదల చేశారు. శ్రీధర్ గంట దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. 'కాంతార' మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ దీనికి స్వరాలు అందించనున్నారు. పోస్టర్ చూస్తే ఇందులో విష్వక్ పోలీస్‌గా కనిపించనున్నట్లు తెలుస్తోంది. యాక్షన్ డ్రామాగా ఇది రానుంది. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను వెల్లడించనున్నారు. ప్రస్తుతం విష్వక్ రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. రవితేజ ముళ్ల పూడి దర్శకత్వంలో 'మెకానిక్ రాకీ'లో నటిస్తున్నారు. రాకీగా ఆయన మాస్ లుక్‌లో కనిపించనున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయిక. కామెడీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఇది రానుంది. దీనితో పాటు ఇటీవల 'లైలా' అనే కొత్త సినిమాను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో ఆయన అమ్మాయిగా కనిపించనున్నారు. రామ్‌నారాయణ్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రమిది. స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. ఈ సినిమాను వచ్చే ఏడాది ఫిబ్రవరి 14న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విభిన్నమైన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్నట్లు ఈ చిత్రంలో కథానాయిక పాత్రకు కూడా ప్రాధాన్యముందని సమాచారం.

# ఎన్టీఆర్.. ప్రశాంత్ నీల్ మూవీకి 9న ముహూర్తం

జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం పాన్ ఇండియా ప్రాజెక్ట్ దేవరతో ఫుల్ బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదల చేసిన చుట్టమల్లె సాంగ్ నెట్టింటిని షేక్ చేస్తోంది. సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇదిలా ఉంటే తారక్ మరోవైపు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ 31 కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. చాలా రోజుల తర్వాత తాజాగా ఈ భారీ సినిమాకు సంబంధించిన వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతూ అభిమానులను ఖుషీ చేస్తోంది. తారక్ ఎన్టీఆర్ 31 సినిమా లాంచింగ్‌కు ముహూర్తం ఖరారైంది. ఈ మూవీని ఆగస్టు 9న ఘనంగా ప్రారంభించేందుకు రెడీ అయ్యారు మేకర్స్. ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌కు డ్రాగన్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్టు ఇప్పటికే ఆన్‌లైన్‌లో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి.



## బాలకృష్ణ సరసన

# ముగ్గురు హీరోయిన్లు

స్టార్ హీరో బాలకృష్ణకు ఉన్న ఫాలోయింగ్ అంతాఇంతా కాదు. ఆయన సినిమాల గురించి ఏ అప్‌డేట్స్ వచ్చినా అవి క్షణాల్లో వైరల్‌గా మారతాయి. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న బాలయ్య పేరు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఆయన సినిమాలకు సంబంధించిన కొన్ని వార్తలు తెగ షేర్ అవుతున్నాయి. బాలకృష్ణ –బాబీ కాంబినేషన్‌లో ఓ సినిమా (ఎన్‌బికె109) తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్త నెట్టింట సందడి చేస్తోంది. ఇందులో బాలకృష్ణ సరసన ముగ్గురు హీరోయిన్లు నటించనున్నట్లు తెలుస్తోంది. ఊర్వశీ రౌతేలా, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ ఇందులో కీలకపాత్రల్లో కనిపించనున్నారని టాక్ వినిపిస్తోంది. ఇదే నిజమైతే బాలయ్య సరసన ప్రగ్యాలను తెరపై రెండోసారి చూడొచ్చని అభిమానులు అనుకుంటున్నారు. ఇందులో బాబీదేవోల్ విలన్‌గా కనిపించ నున్నారు. మాస్ యాక్షన్ కథాంశంతో రూపొందుతోన్న ఈ సినిమాలో బాలయ్య రెండు కోణాలున్న పాత్రలో కనువిందు చేయనున్నట్లు తెలుస్తోంది. చాలా సంవత్సరాల తర్వాత ఆయన క్లాసీ లుక్‌లో కనిపించనున్నారట. అలాగే దీనిలో పొలిటికల్ బ్యాక్‌డ్రాప్ నేపథ్యం ఉంటుందని టాక్. ఈ ఏడాది సూపర్ హిట్‌ను సొంతం చేసుకున్న చిత్రాల్లో ఫహద్ ఫాజిల్ నటించిన 'ఆవేశం' ఒకటి. జీతూ మాధవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం మంచి కలెక్షన్లు సొంతం చేసుకుంది. కేవలం రూ.30 కోట్లతో నిర్మించిన ఈ యాక్షన్ కామెడీ ఫిల్మ్ ప్రపంచవ్యాప్తంగా రూ.150కోట్లు వసూలుచేసింది. ఇప్పుడీ చిత్రాన్ని బాలకృష్ణ రీమేక్ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా హక్కులను కూడా టాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ కొనుగోలు చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక సమాచారం త్వరలోనే రానున్నట్లు తెలుస్తోంది.







## విమర్శలను పట్టించుకోని
# బీఆర్ఎస్


### కాంగ్రెస్ లక్ష్యంగా ఎదురుదాడితో ముందుకు




**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** మొన్నటి బడ్జెట్ కేటాయింపుల తరవాత బిజెపి నేతలు అభాసుపాలయ్యారు. కాంగ్రెస్‌పై ఎదురుదాడికి దిగినా అది పెద్దగా పేలలేదు. కేంద్రం నుంచి ఎలాంటి పనులు చేయించలేకపోతున్నారన్న విమర్శలను బిజెపి నేతలు ఎదుర్కొంటున్నారు. రహదారుల విస్తరణ కావచ్చు, జిఎస్టీ కావచ్చు.. నిధుల కేటాయింపు కావచ్చు..పలు అంశాలపై బిజెపి మౌనంగా ఉంటోంది. దీనిని కప్పి పుచ్చుకునేందుకు అడపాదడపా కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకు పడుతున్నారు. అయితే వాటిని కాంగ్రెస్ కూడా తిప్పికొడుతోంది. కేంద్రం నుంచి ఎలాంటి కేటాయింపులు లేకపోవడంపై అసెంబ్లీ తీర్మానం కూడా ఆమోదించింది. అయితే ఇందుకు భిన్నంగా ఇప్పుడు బిఆర్ఎస్ ఇంటాబయటా పోరాటాన్ని ఉధృతం చేస్తోంది. ఎమ్మెల్యేల చేరిక, రుణమాఫీ మొదలు ఆరు గ్యారెంటీలపై గట్టిగా పోరాటానికి దిగుతోంది. పోరాడితే పోయేదేమీ లేదన్న భావనలో బిఆర్ఎస్ ఉంది. అనేక అవినీతి అక్రమాల కేసుల, ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కమిషన్ విచారణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు నానా తంటాలు పడుతోంది. అందుకే బిఆర్ఎస్ ఎదురుదాడిని ఎంచుకుంది. అసెంబ్లీలో అయినా బయట అయినా తెలంగాణలో అధికార పార్టీపై విరుచుకుపడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయం, సగం స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడం, కేసీఆర్ ఫీల్డ్ లోకి వచ్చేందుకు తటపటాయించడం, ఎమ్మెల్యేలు వరుసగా పార్టీ మారడం వంటి ఎన్ని ఎదురు దెబ్బలు తగిలినా బీఆర్ఎస్ .. కాంగ్రెస్ పై పోరాటంలో వెనక్కి తగ్గడంలేదు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎంత మంది చెబుతున్నా.. ఆ పార్టీ మాత్రం.. పూర్వ వైభవం సాధిస్తామన్న నమ్మకంతోనే ఉంది. క్యాడర్ కు ధైర్యం కల్పిస్తున్నారు. భవిష్యత్ తమదేనని బీఆర్ఎస్ పని అయిపోలేదని చాటేలా చేస్తున్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై రకరకాల కారణాలతో బీఆర్ఎస్ విరుచుకుపడుతోంది. ఆరు గ్యారంటీల అమలు దగ్గర నుంచి రుణమాఫీ వరకూ... శాంతి భద్రతల నుంచి పెట్టుబడుల వరకూ ప్రతి విషయంలోనూ సందు దొరికితే ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్నారు. కానీ తామే ప్రధాన ప్రతిపక్షమని..దానికి పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓట్లు, సీట్లే సాక్ష్యమని వాదిస్తున్నారు. రోడ్డు ఎక్కి పోరాడిన సందర్భాలు కల్పించుకుంటున్నారు. పోరాటాల విషయంలో బీజేపీ వెనుకబడిపోవడం ఆ పార్టీ క్యాడర్ కూడా ఆశ్చర్యపోతోంది. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అని బీఆర్ఎస్ గురించి వమర్శలు మాత్రం చేస్తున్నారు. అయితే బీజేపీలో అంతర్గత పోరాటాల వల్ల.. పార్టీ ముఖ్య నేతల మధ్య సఖ్యత లేకపోవడం వల్లనే పార్టీ నిస్తేజంగా మారిందని అనే వారు ఎక్కువగా ఉన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. వీకెండ్స్‌లో తప్ప పార్టీ కార్యక్రమాలను పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఈటల రాజేందర్ చొరవ తీసుకుని బాధ్యత తీసుకుంటే చాలా మంది సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. మరో వైపు బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం లేదా, పొత్తులు ఖాయమన్న ప్రచారం కొంత కాలంగా జరుగుతోంది. అందులో ఎంత నిజముందో ఆ రెండు పార్టీల ముఖ్య నేతలకే తెలియాలి. కానీ ఆ ప్రచారం మాత్రం గట్టిగా సాగాలని వారు కోరుకుంటున్నారు. అందుకే విలీనం, పొత్తుల వార్తల్ని ఖండించడం లేదు. అసలు స్పందించడం లేదు. ఇలా ప్రచారం జరగడంతో బీజేపీ క్యాడర్‌లో గందరగోళం ఏర్పడుతోంది. అలాంటి పరిస్థితే వస్తే.. ఎవరు ఎవరి మీద స్వారీ చేస్తారోనని కంగారు పడుతున్నారు.

## గోదాముల సంఖ్య
# పెరిగినా సమస్యలే

### పెరిగిన పంటల దిగుబడితో స్థల సమస్య



**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ ఏర్పడ్డ తరవాత ప్రభుత్వం ఆయా జిల్లాల్లో పెద్ద ఎత్తున గోదా ముల నిర్మాణాన్ని చేపట్టింది. గోదాముల సంఖ్య ను భారీగా పెంచింది. అయినా పంట ఉత్పత్తులు పెరగడంతో గోదాములు మాత్రం ధాన్యంకు తగ్గట్లుగా సరిపోవడం లేదని తేలింది. ఇటీవల మిల్లర్లు కూడా ఇదే విషయంచెప్పారు. మిల్లుల్లో ధాన్యం మొలకెత్తుతున్న విషయాలను చూస్తు న్నాం. ఇంతకాలం మభ్య పెడుతూ వచ్చిన పాలకుల తీరు తెలంగాణ ఏర్పడ్డ తరవాత తెలిసి పోయింది. గతేడాది, మొన్నీమధ్య ధాన్యం కొనుగోళ్లను గ్రామాల వారీగా చేపట్టిన తరవాత ఇంకా గోదాముల కొరత ఏర్పడుతోంది. పలు జిల్లాలో గోదాముల సౌకర్యం లేకపోవడం కార ణంగా కందుల కొనుగోళ్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సమస్యను పక్కన పెట్టి చూప డంతో ప్రైవేట్ వ్యాపారులు ఇదే అదనుగా రైతుల నుంచి తక్కువ ధరలకు కందులు కొనుగోళ్లు చేస్తున్నారు. జిల్లాలో పండే కంది పంటను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా కనీస జాగ్రత్తలు పాటించినట్లైతే ఇప్పుడు ఇటువంటి ఇబ్బందులు ఉండేవి కావని రైతు నాయకులు అంటున్నారు. అయితే గోదాముల సంఖ్య పెంచినా లెక్కకు మిక్కిలి పంటలు వస్తున్నాయని మార్క్‌ఫెడ్ అధికారులు అంటున్నారు. అయినా రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నారు. ఇక్కడి గోదాములు నిండిపోవడంతో రవాణా చేయడానికి అనుమతి ఇవ్వాలని మిల్లర్లు కోరుతున్నారు. గోదాములు నిండిపోవడంతో ఆరుబయటనే నిల్వ చేసుకోవాల్సి వచ్చింది. గోదాముల్లో నిల్వ చేయడంతో ఇక్కడ కొనుగోలు చేసిన పంటల నిల్వకు చోటు కరవైంది. కొనుగోలు చేసిన కందులను నిల్వ చేసుకునే విషయంలో అధికారులకు.. పాలకులకు ముందు చూపులేకుండా పోయింది. రవాణ ఖర్చులను దృష్టిలో పెట్టుకుని స్థానికంగా అందుబాటులో ఉన్న సీడబ్ల్యూసీ, ఎస్‌డబ్ల్యూసీ గోదాముల్లో నిల్వ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం చెబుతుంది.





# ముగ్గురు తేజో మూర్తులు !

- తెలంగాణ విముక్తికి చేయూత
- జయశంకర్, సుష్మా స్వరాజ్, గద్దర్‌ల విడదీయలేని పాత్ర

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:** ఆగస్ట్ 6కు ఓ ప్రత్యేకత ఉంది. అనేక ప్రత్యేకతలే ఉన్నాయని చెప్పుకోవాలి. ఓ ముగ్గురు మహానుభావులను స్మరించుకునే రోజు. ముగ్గురికి తెలంగాణకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఈరోజే తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశకర్ జయంతి. ఆయనకు తెలంగాణ వ్యాప్తంగా నివాళి అర్పిస్తున్నారు. అలాగే ఉద్యమకవి గద్దర్ వర్ధంతి కూడా ఆగస్ట్ 6 కావడం గుర్తు చేసుకోవాలి. కేంద్రమాజీమంత్రి సుష్మాస్వరాజ్ కూడా ఆగస్ట్ 6ననే గతించారు. ఈ ముగ్గురూ విభిన్న కోణాల్లో ప్రముఖులుగా పేరొందారు. ముగ్గురికీ తెలంగాణతో అనుబంధం ఉంది. జీవితాంతం తెలంగాణ కోసం పరితపించిన వ్యక్తి స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ సార్. దురదృష్టం ఏమంటే..ఆయన తెలంగాన ఏర్పాటుకు చూడకుండానే కన్నుమూశారు. ఆజన్మ బ్రహ్మచారిగా ఆయన తన జీవితాంతం తెలంగాణ కోసం పరితపంచారు. అందుకోసం పోరాడారు. 1934 ఆగస్ట్ 6న ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లాలో జన్మించారు. తెలంగాణను ఎపిలో విలీనం చేయడాన్ని జీర్ణించుకోలేక.. తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా జీవితాంతం పోరాడిన మహానుభావుడు. అందుకోసం పెళ్లి కూడా చేసుకోకుండా బ్రహ్మచారిగానే ఉండిపోయారు. ఆయన జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకం. ఇకపోతే తెలంగాణ ఏర్పాటుకు పూర్తి మద్దతు తెలిపిన బిజెపి నాయకురాలు సుష్మాస్వరాజ్. తెలంగాణ బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చినప్పుడు బిజెపి పక్ష నేతగా పూర్తి స్థాయిలో మద్దతు ఇచ్చారు. బేషరతు మద్దతుతో తెలంగాణ ఆవిర్భావానికి అండగా నిలబడ్డారు. చిన్నమ్మగా తెలంగాణ ప్రజలకు సుపరిచితురాలు. ఆమె అండవల్లనే ఇవాళ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రగా అవతరించడానికి కారనమయ్యారు. 2019 ఆగస్ట్ 6న ఆమె హఠాన్మరణం చెందారు. జీవితాంతం విలువల కోసం పోరాడిన మహిళగా భారతదేశ చరిత్రలో నిలిచి పోయారు. ఇక ప్రజాయుద్ధనౌక గద్దర్ గతేడాది ఆగస్ట్ 6న ఆస్పత్రిలో కన్నుమూశారు. ఆయన తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. గద్దర్ పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. తాడిత, పీడిత జనం కోసం జీవితాంతం కాలుకు గజ్జెకట్టిన మహానుభావుడాయన. గద్దర్ నిజంగానే ఓ యుద్ధనౌక.. పీడిత ప్రజల చేతుల్లో ఆటంబాంబుగా పాటను పేల్చారు.పాటలతో..మాటలతో ప్రజల చేతిలో పాశుపతాస్త్రం గా మారారు. పాటలతో ప్రపంచంలో ఉద్యమాన్ని సృష్టించవచ్చని నిరూపించిన మహానుభావుడాయన. పాటతో తెలంగాణ ఉద్యమాన్ని ఉర్రూతలూగించి...ఎందరో ఉద్యమ కారులకు ఊపిరిలూదారు. తెలంగాణ ఏర్పాటు వల్ల నష్టం లేదని.. ఈ ప్రాంత ప్రజల బాగుపడతారని భ్రమించి..కాళ్లకు గజ్జెకట్టి ఉద్యమించిన ఉద్యమ సూరీడు గద్దర్. తెలంగాణ వస్తే జీవితాలు బాగుపడతాయని భావించి..తరవాత మోసపోయామని.. దొరతల చేతుల్లోకి తెలంగాణ జారిపోయిందని బాధపడ్డ గద్దర్ మరో పోరాటం అవసరముందని పదేపదే చెబుతూ వచ్చారు. మరోమారు పోరాటం చేయాల్సిన అసవరం ఉందని గజ్జెకడతానని అంటూ ఉండేవారు. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఎందరో పోరాయ యోధులు కనుమరుగయ్యారు. వారిని తెమరుగు చేశారు. వారికి గౌరవం దక్కకుండా చేశారు. అందులో గద్దర్ కూడా ఉన్నారు. ఆయనను కనీసంగా కూడా గౌరవించుకోలేక పోయాం. పోరాటంలో చివరికంటూ రాజీపడకుండా సాగి..చివరకు తనకు తెలియకుండానే పోరాటంలో అలసి పోయాడీ ఉద్యమసూరీడు. మనతో ఉంటూనే.. మనకు అందనంత దూరంలో కానరాని లోకాలకు ఇంత తొందరగా వెళ్లి పోతారని ఎవ్వరూ నమ్మడం లేదు.పోరు తెలంగాణమా అంటూ ఉద్యమాన్ని ఉరకలెత్తించినవాడు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలాన్ని చూసినవాడు. ఆయన నమ్మిన సిద్దాంతం వేరు కావొచ్చు. నడిచిన బాట విభిన్నం కావొచ్చు.కాని ఆయన మానవతావాది. కుల, మత, లింగ వివక్షతలతో మనుషుల మధ్య లేచిన అడ్డుగోడలు కూలిపోవాలని కడదాకా కలలు గన్న భావుకుడు. ఆధ్యాత్మికత, దైవం పట్ల ఆయన అభిప్రాయాలేవైనా అందరినీ ఆయన అమితంగా ప్రేమించాడు. అందరూ ఆయన్ని వెర్రిగా అభిమానించారు. విప్లకారుడే అయినా...ప్రజలంతా బాగుపడాలన్న సమవర్తి ఆయన. ఎవరిపట్లా ఆయనకు వ్యతిరేకత లేదు. ఎదుటి వారి అభిప్రాయాన్ని గౌరవించే సంస్కారం ఆయనది. ఎంతో చనువుగా, ఆప్యాయంగా తన సమయాన్ని ప్రతి ఒకరితో పంచుకునే స్వభావం ఆయనది. పేద దళిత కుటుంబంలో పుట్టి, ప్రజాగాయకుడై, గోచీ, గజ్జె కట్టుతో పాటను ఫిరంగిలా పేల్చి, పీడితజనుల కోసం నిరంతరం కొట్లాడిన ధీశాలి గద్దర్. ఆయన భౌతికంగా లేకపోయినా, ఆయన పాట జాతి గుండెల్లో స్ఫూర్తి రగిలిస్తూనే వుంటుంది. 'అమ్మా తెలంగాణమా' అంటూ ఆకలి కేకల గానమా' అంటూ సాగిన పాటల తూటా అర్ధంతరంగా గతేడాది మూగ బోయింది. దగాపడిన బతుకుల పక్షాన నిలబడ్డ ఈ యుద్దనౌక తుదిపోరాటం చేయకుండానే ఆగిపోయింది. కష్టజీవుల కన్నీళ్ల విలువ ఏంటో తెలిసిన ఉద్యమ దీప్తి మన గద్దర్. శ్రామికుల స్వేదం లెక్కగట్టలేమని పసిగట్టి, గోచీ గొంగడి కట్టి, కర్రచేతబట్టి, కాలికి గజ్జెకట్టి నిరతంరం పోరాడిన యోధుడు ఆయన. తన ఆటాపాటలతో ప్రజల తలలో నాలుకలో..మావాడు గద్దర్ అనిపించుకుని ...మంచితనమనే మూటను పట్టుకుని పోయాడు. తూటాలను గుండెల్లో దాచుకుని కూడా గుండెనిబ్బరం కోల్పోకుండా పోరాడిన నిఖార్సయిన ఉద్యమ బిడ్డ మన గద్దర్. పాటను ప్రజల నోళ్లలో నిరంతరం నానేలా చేసిన గద్దర్ అనన్య సామాన్యుడు. అప్పటికప్పుడు ఆశువుగా పదాలల్లి, పాటలను ఈటెలుగా మార్చి విసిరిన ధీశాలి. కోట్లమంది గొంతుకై ఊరూరా ఉద్యమాన్ని ఉరక లెత్తించిన తొలితరం ప్రజా గాయకుడు గద్దర్. ప్రజల భాషను..ప్రజల మాటలను తన పాటలతో ఈటెలుగా మలచిన అరుదైన కవి గద్దర్. చిన్నిచిన్న పదాలే ఆయన పాటకు చరణాలు. అందుకే ప్రజల్లోకి పాటను చొచ్చుకుపోయేలా చేశారు. సాహిత్యంలో ఇదో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన సందర్భం. సాహిత్య గమనాన్ని తనవైపు తిప్పుకున్న అరుదైన కవి ఆయన. తన జీవితకాలం ప్రజల కోసమే బతికిన ప్రజా గాయకుడు గద్దర్.. తన సహజసిద్ద పాటతో తూటాలను పేల్చి ముందుకు దూకారు. నక్సల్‌బరీ ఉద్యమంలోనూ గద్దర్‌ది విడదీయలేని బంధం. పీపుల్స్ వార్ ఉద్యమం ఉధృతంగా ముందుకు సాగి..దొరల గుండెల్లో గునపాలు దింపింది. నిజాం పాలనకు వ్యతిరేకంగా వచ్చిన మా భూమి సినిమాలో గద్దర్ బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లె పోతవు కొడుకో నైజాము సర్కరోడా' అనే పాటను గద్దర్ స్వయంగా పాడిన పాట దేశమంతా మార్మోగింది. గ్రామాల్లో జరుగుతున్న అన్యాయాలను, అకృత్యాలను ఎదురించడంతో పాటు ప్రజలను, ప్రత్యేకించి దళితులను మేల్కొలిపేందుకు వారిని చైతన్య పరచేందుకు జననాట్యమండలి వేదికగా చేసిన కృషి ప్రజల్లో చైతన్యదీప్తిని నింపింది. ప్రజా సమస్యలపై పోరాటం చేయడమేకాకుండా.. తనదైన పాటలతో అందరిని కదిలించిన గొప్ప ప్రజా గాయకుడు గద్దర్. గద్దర్ ప్రసంగాలు, పాటలు ప్రజలలో స్ఫూర్తి నింపాయి. అట్టడుగు వర్గాలకు గొంతుకై నిలిచారు. మీ పాటనై వస్తున్నానమ్మో..' అంటూ పాటకు మరణం లేదని, పోరాటమే పాట లక్ష్యమని గద్దర్ వర్ణించారు. 'పొడు-స్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగానమా' అనే పాట ఉద్యమంలో మరింత ఊపునిచ్చింది. తన గళంతోనే సమస్యలపై పోరాటాన్ని సాగించారు. ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర కాంక్షను,పోరాట పటిమను మేల్కొలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గద్దర్ పాటలేని కార్యక్రమం ఉండేది కాదు. అంతలా ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. తెలంగాణ ఏర్పడ్డాక కూడా దగా పడ్డదని, దొరల చేతుల్లో బందీ అయ్యిందని ఆవేదన చెందుతూనే కన్నుమూశారు.

# రేషన్ బియ్యం అక్రమాలకు చెక్

### ఆధార్ అనుసంధానంతో ప్రయోజనం



**హైదరాబాద్, ప్రజానావ:** రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా పకడ్బందీగా ఏర్పాట్లను ప్రభుత్వం రూపొందించింది. సబ్సిడీ బియ్యం పక్కదారి పట్టకుండా ఆధార్ అనుసంధానంతో పాటు సీసీ కెమెరాలను, బయోమెట్రిక్ విధానం అములు చేస్తున్నారు. కొందరు అధికారులు, రేషన్‌డీలర్లు పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు ప్రభుత్వ సర్వేల్లో తేలింది. మొత్తం సరుకులను డీలర్లు మిగులు చూపకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వాస్తవానికి ప్రతి రెవెన్యూ అధికారులు రేషన్ దుఖానాలను సందర్శించి మిగిలిన సరుకులు నిలువ ఉన్నాయో లేదో వాటిని పరిశీలించి మిగిలిన సరుకులు వచ్చే నెలకు కేటాయింపు చేయాల్సి ఉంటుంది. కానీ అధికారుల పర్యవేక్షణ లోపించడంతో సబ్సిడీ బియ్యం పక్కదారి పడుతోంది. రూపాయి కిలో బియ్యం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి కోట్లాది నిధులను ఖర్చు చేస్తోంది. జిల్లాలో రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ విధానంతో పాటు స్టాక్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలను, ఆధార్ అనుసంధానం విధానాన్ని అమలు చేస్తే 30 శాతం వరకు రేషన్ సరుకులు ఆదా అయ్యే అవకాశముంటుందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయడంతో రేషన్‌కార్డులు గల లబ్ధిదారులకు ఎవరో ఒక్కరు వచ్చి వేలుముద్రలువేసి సరుకులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. గడువులోపు ఎంతమంది వినియోగదారులు దుకాణాలకు వచ్చి సరుకులను తీసుకొని వెళ్లారో రికార్డవుతుంది.




# కల చెదిరింది!

- హకీలో పోరాడి ఓడిన భారత్
- కీలక సమయంలో దెబ్బతీసిన తప్పిదాలు
- ఉత్కంఠగా సాగిన సెమీస్‌లో జర్మనీ విజయం

**పారిస్:** పారిస్ ఒలింపిక్స్ 2024లో ఫైనల్ చేరాలనే లక్ష్యంతో బరిలోకి దిగిన భారత హాకీ టీమ్‌కు నిరాశే ఎదురైంది. మంగళవారం ఉత్కంఠగా సాగిన సెమీఫైనల్లో భారత్ 2-3 తేడాతో జర్మనీ చేతిలో ఓటమి పాలైంది. దాంతో 44 ఏళ్ల తర్వాత ఫైనల్ చేరాలనే భారత్ కల చెదిరింది. ఈ మ్యాచ్‌లో విజయం కోసం ఆఖరి వరకు హర్మన్‌ప్రీత్ సేన పోరాడింది. కీలక సమయంలో చేసిన తప్పిదాలు భారత్ కొంపముంచాయి. భారత్ తరఫున హర్మన్‌ప్రీత్ సింగ్(7వ నిమిషం), సుఖ్‌జీత్ సింగ్(36వ నిమిషం) గోల్స్ నమోదు చేయగా.. జర్మనీ తరఫున గొంజాలో పెయిలట్(18వ నిమిషం), క్రిస్టోఫర్ రుహుర్(27వ నిమిషం), మార్కో మిల్ట్‌కావు(54వ నిమిషం)లో గోల్స్ సాధించారు. స్టార్ డిఫెండర్ అమిత్ రోహిదాస్ గైర్హాజరీ టీమిండియా కొంపముంచింది. క్వార్టర్ ఫైనల్లో రెడ్ కార్డ్ ఎదుర్కొన్న అతనిపై ఓ మ్యాచ్ నిషేధం పడింది. ఈ నిర్ణయం భారత్ విజయవకాశాలను దెబ్బతీసింది. సెమీస్‌లో ఓడిన భారత్.. స్పెయిన్‌తో గురువారం కాంస్యపోరు ఆడనుంది.

### భారత్ శుభారంభం..

మ్యాచ్ ప్రారంభమైన రెండో నిమిషంలో భారత్‌కు వరుసగా రెండు పెనాల్టీ కార్నర్‌లు లభించాయి. కానీ భారత ఆటగాళ్లు గోల్స్ సాధించలేకపోయారు. ఫస్ట్ క్వార్టర్‌లో అటాకింగ్ గేమ్ ఆడిన భారత్.. బంతిని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకుంది. దాంతో ఐదో నిమిషంలోనే భారత్‌కు వరుసగా 4 పెనాల్టీ కార్నర్స్ లభించాయి. కానీ జర్మనీ గోల్ కీపర్ అద్భుతంగా అడ్డుకున్నాడు. ఆ తర్వాత మరింత దూకుడుగా ఆడిన భారత్.. జర్మనీ రక్షణ శ్రేణిని ఛేదిస్తూ పదే పదే గోల్ పోస్ట్‌పైకి దాడి చేసింది. ఈ క్రమంలో ఏడో నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను హర్మన్‌ప్రీత్ సింగ్ గోల్‌గా మలిచి భారత్ ఖాతా తెరిచాడు. ఆ తర్వాత భారత్ మరింత దూకుడుగా ఆడింది. దాంతో తొలి క్వార్టర్‌ను భారత్ 1-0తో ముగించింది.

### పెనాల్టీ స్ట్రోక్‌తో..

రెండో క్వార్టర్ ఆరంభంలోనే లభించిన పెనాల్టీ కార్నర్‌ను జర్మనీ డిఫెండర్ గొంజాలో పెయిలట్ గోల్‌గా మలిచి స్కోర్లను 1-1తో సమం చేశాడు. అనంతరం భారత్‌కు గోల్ చేసే అవకాశం లభించినా సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఆ కాసేపటికే భారత డిఫెండర్ జర్మన్‌ప్రీత్ సింగ్ చేసిన ఘోర తప్పిదంతో జర్మనీ పెనాల్టీ స్ట్రోక్ లభించింది. క్రిస్టోఫర్ రూహర్ గోల్ కొట్టి జర్మనీకి 2-1తో ఆధిక్యాన్ని అందించాడు. మూడో క్వార్టర్‌లో దూకుడు పెంచిన భారత్.. ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పై వరుస దాడులు చేసింది. ఈ క్రమంలో వారికి లభించిన పలు పెనాల్టీ కార్నర్‌లను వృథా చేసుకుంది. జర్మనీ గోల్ కీపర్ అడ్డుగా నిల్చొని భారత గోల్స్‌ను అడ్డుకున్నాడు. ఈ క్రమంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను హర్మన్ ప్రీత్ గోల్ కొట్టే ప్రయత్నం చేశాడు. కానీ బంతి టార్గెట్‌ను మిస్సవ్వగా సుఖ్‌జీత్ గోల్ పోస్ట్‌లోకి పంపించి 2-2తో స్కోర్లు సమం చేశాడు.

### చివర్లో గోల్ చేసి..

చివరి క్వార్టర్‌లో దూకుడు పెంచిన జర్మనీ.. బంతిని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకుంది. భారత్ డిఫెన్స్‌ను చేదిస్తూ గోల్ పోస్ట్‌పైకి దాడి చేసింది. శ్రీజేష్ అద్భుతంగా అందుకున్నాడు.మరో 6 నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా.. జర్మనీ గోల్ నమోదు చేసి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. దాంతో భారత్‌పై ఒత్తిడి పెరగ్గా.. స్కోర్లు సమం చేసేందుకు అటాకింగ్ గేమ్ ఆడింది. గోల్ కీపర్ లేకుండానే ఎక్స్‌ట్రా స్టోక్ ప్లేయర్‌తో దూకుడు కనబర్చింది. కానీ జర్మనీ ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా విజయాన్ని అందుకొని ఫైనల్‌కు దూసుకెళ్లింది.



# టీమిండియాకు పరీక్ష

### నేడు లంకతో చివరి వన్డే

**కొలంబో:** శ్రీలంకతో బుధవారం జరిగే మూడో వన్డే భారత్‌కు చావోరేవోగా మారింది. ఇప్పటికే రెండో వన్డేలో గెలిచిన శ్రీలంక సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. తొలి వన్డే టైగా ముగిసిన సంగతి తెలిసిందే. ఇక సిరీస్‌ను సమం చేయాలంటే కచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి టీమిండియాకు నెలకొంది. కిందటి మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యంతో భారత్ స్వల్ప లక్ష్యాన్ని సయితం ఛేదించలేక పోయింది. సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లి, కెఎల్ రాహుల్, శ్రేయస్‌ల వైఫల్యం భారత్‌ను వెంటాడుతోంది. ఈ మ్యాచ్‌లోనైనా వీరు తమ స్థాయికి తగ్గ ఆటను కనబరుస్తారా లేదా అనేది సందేహంగా మారింది. బౌలర్లు బాగానే రాణిస్తున్నా బ్యాటింగ్ వైఫల్యం జట్టుకు ప్రతికూలంగా మారింది. ఇక శ్రీలంక ఈ మ్యాచ్‌కు ఆత్మవిశ్వాసంతో సిద్ధమైంది. చివరి వన్డేలోనూ గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. భారత్‌కు మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను సమం చేయాలని భావిస్తోంది.






భువనేశ్వర్ వేదికగా జరిగిన జాతీయ స్థాయి జూనియర్ అక్వాటిక్స్ ఛాంపియన్ షిప్‌లో తెలంగాణకు చెందిన తేజస్ కుమార్ కాంస్య పతకం సాధించాడు. 100 మీటర్ల పురుషుల బట్టర్‌ఫ్లయ్ విభాగంలో తేజస్ మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు.


– ఫొటోలు: వహీద్



# చీఫ్ ఎగ్జిక్యూటివ్ పదవికి నిక్ హాక్లే రాజీనామా

### 13 ఏళ్లుగా ఆస్ట్రేలియా క్రికెట్‌కు సేవలు

**పెర్త్:** క్రికెట్ ఆస్ట్రేలియాలో కలకలం చోటు చేసుకుంది. బోర్డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిక్ హాక్లే తన పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుత 2024-2025 క్రికెట్ సీజన్ ముగిసిన తరువాత పదవి నుంచి తప్పుకోనున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. క్రికెట్ ఆస్ట్రేలియాను వీడాలనుకోవడం టఫ్ డెసిషన్‌గా అభివర్ణించారు. 13 సంవత్సరాలుగా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డులో కొనసాగుతున్నారు నిక్ హాక్లే. 2020లో సీఈఓగా అపాయింట్ అయ్యారు. కరోనా వైరస్ వ్యాప్తి చెందిన సమయంలో బోర్డు కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలం అయ్యారనే కారణంతో అప్పటి సీఈఓ కెవిన్ రాబర్ట్స్ తప్పుకోవాల్సి వచ్చింది. కెవిన్ రాబర్ట్స్ రాజీనామాతో ఈ పదవికి నిక్ హాక్లే ఏకగ్రీవంగా సెలెక్ట్ అయ్యారు. మొదట్లో మధ్యంతర సీఈఓగా కొనసాగారు. ఆ మరుసటి ఏడాది పూర్తిస్థాయి సీఈఓ హోదాను పొందారు. 2020-21 సీజన్‌లో క్రికెట్ ఆస్ట్రేలియాను కొత్తపుంతలు తొక్కించాడు. భారత్‌తో జరిగిన టెస్టు సిరీస్‌కు ఆస్ట్రేలియా విజయవంతంగా ఆతిథ్యం ఇచ్చింది ఆయన హయాంలోనే. సెవెన్ వెస్ట్ మీడియా, ఫాక్స్ టెల్ గ్రూప్, డిస్నీ స్టార్‌లతో క్రికెట్ ఆస్ట్రేలియా దీర్ఘకాలిక మీడియా ఒప్పందాలను సాధించడంలో కృషి చేశాడు. జట్టును అభేద్యంగా తీర్చిదిద్దడంలో తనవంతు పాత్ర పోషించాడు. టీమ్ సెలెక్షన్ విషయంలో కీలకపాత్ర పోషించాడు. ఆయన పదవిని మళ్లీ పొడిగించదలచుకోలేదు బోర్డ్. దీనితో వచ్చే మార్చిలో వైదొలగబోతోన్నానని, కొత్త సీఈఓ రానున్నారని వెల్లడించారు. కొత్త సీఈఓ ఎవరనే విషయానికి తాను పెద్దగా ప్రాధాన్యత ఇవ్వదలచుకోలేదని, ప్రస్తుతం ఈ సీజన్‌ను విజయవంతంగా ముగించడంపైనే దృష్టి సారించానని నిక్ చెప్పుకొచ్చాడు. ఆయన హయాంలో కొన్ని ల్యాండ్ మార్క్స్ సాధించింది క్రికెట్ ఆస్ట్రేలియా. పురుషులతో సమానంగా మహిళా క్రికెటర్లకు కాంట్రాక్ట్ రెమ్యునరేషన్ ఇప్పించగలిగాడు.



# చరిత్ర సృష్టించిన నీరజ్ చోప్రా

### జావెలిన్ త్రోలో ఫైనల్ బెర్త్ ఖరారు

**పారిస్:** టోక్యో ఒలింపిక్స్ లో స్వర్ణం సాధించి చరిత్ర సృష్టించిన నీరజ్ చోప్రా పారిస్ ఒలింపిక్స్ లోనూ శుభారంభం చేశాడు. మంగళవారం జరిగిన క్వాలిఫికేషన్ (గ్రూప్- బీ)లో తొలి ప్రయత్నంలోనే జావెలిన్ ను 89.34 మీటర్ల దూరం విసిరి ఫైనల్ బెర్తును ఖరారు చేసుకున్నాడు. ఈ గ్రూప్‌లో నీరజే అగ్రస్థానం. చోప్రాతో పాటు తొలి ప్రయత్నంలోనే గ్రెనెడాకు చెందిన పీటర్స్ అండర్సన్ (88.63 మీ) రెండో స్థానంలో, పాకిస్థాన్‌కు చెందిన నదీమ్ అర్షద్ (86.59 మీ) మూడో స్థానంలో నిలిచి ఫైనల్‌కు క్వాలిఫై అయ్యారు. బ్రెజిల్ అథ్లెట్ డా సిల్వా లూయిజ్ మారిసియో మూడో ప్రయత్నంలో 85.91 మీటర్లు విసిరి నాలుగో స్థానంలో నిలిచాడు. మల్గోవాకు చెందిన ఆండ్రియన్ మూడో ప్రయత్నంలో (84.13 మీ) ఫైనల్‌కు నేరుగా అర్హత సాధించాడు. ఫైనల్‌కు నేరుగా అర్హత సాధించాలంటే జావెలిన్ ను 84 మీటర్ల దూరం విసరాలి.

ఆగస్టు 8న రాత్రి 11:55 గంటలకు ఫైనల్ పోటీలు జరగను న్నాయి. భారత్‌కు చెందిన మరో జావెలిన్ త్రోయర్ కిశోర్ జెనా ఫైనల్ చేరుకోలేకపోయాడు. గ్రూప్-ఏలో అతడు అత్యుత్తమంగా తొలి ప్రయత్నంలో 80.73 మీటర్ల ప్రదర్శన చేశాడు. రెండో ప్రయత్నంలో ఫౌల్ చేశాడు. మూడో ప్రయత్నంలో జావెలిన్ ను 80.21 మీటర్లు విసిరాడు.



# మను భాకర్‌ను సత్కరించిన నీతా అంబానీ

**పారిస్:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ ఇప్పటి వరకు మూడు పతకాలు సాధించగా, మూడింటికి కాంస్యం లభించింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మను భాకర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో సరబ్‌జోత్‌తో కలిసి మను, 50 మీటర్ల రైఫిల్ త్రీ పొజిషన్స్ ఈవెంట్‌లో స్వప్నిల్ కుసాలే కాంస్య పతకాలను సాధించారు. రెండు పతకాలు సాధించిన మను భాకర్‌ను అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం సభ్యురాలు, రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానీ సత్కరించారు. మంగళవారం పారిస్‌లోని ఇండియన్ హౌస్‌లో మనును సన్మానించారు.



# శెభాష్.. వినేశ్ ఫొగాట్

- మహిళల 50 కిలోల ఫ్రీస్టయిల్ విభాగంలో ఫైనల్‌కు చేరిన స్టార్ రెజ్లర్
- భారత్‌కు రజతం ఖాయం

**పారిస్:** ఒలింపిక్స్‌లో భారత స్టార్ మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్ చరిత్ర సృష్టించింది. మహిళల 50 కిలోల ఫ్రీస్టయిల్ విభాగంలో వినేశ్ ఫైనల్‌కు చేరుకుంది. దీంతో భారత్‌కు ఈ విభాగంలో కనీసం రజత పతకం ఖాయమైంది. మంగళవారం జరిగిన సెమీ ఫైనల్లో వినేశ్ 5-0 తేడాతో గజ్‌మ్యాన్ లోపెజ్ (క్యూబా)పై విజయం సాధించి తుది పోరుకు దూసుకెళ్లింది. సెమీస్‌లో వినేశ్ అసాధారణ ఆటను కనబరిచింది. అద్భుత ప్రతిభతో లోపెజ్‌ను ఉక్కిరిబిక్కిరి చేసింది. వినేశ్ ధాటికి లోపెజ్ ఎదురు నిలువలేక పోయింది. ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో వినేశ్ అలవోక విజయంతో ఫైనల్‌కు చేరుకుంది. అంతకుముందు క్వార్టర్ ఫైనల్లో 7-5 తేడాతో లివచ్ ఒక్సానా (ఉక్రెయిన్)పై సంచలన విజయం అందుకుంది. లివచ్‌తో కాస్త పోటీ ఎదురైనా వినేశ్ అద్భుత విజయం సొంతం చేసుకుంది. ఇక ప్రిక్వార్టర్ ఫైనల్లో నాలుగు సార్లు ప్రపంచ ఛాంపియన్, టోక్యో స్వర్ణ పతక విజేత సుసాకీ (జపాన్)ను వినేశ్ మట్టికరిపించింది.

### వెల్లువెత్తిన ప్రశంసలు

ఒలింపిక్స్‌లో అసాధారణ ఆటతో అలరించిన భారత స్టార్ మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. మహిళల 50 కిలోల ఫ్రీస్టైల్ విభాగంలో వినేశ్ సెమీస్‌కు చేరి చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. వినేశ్ ఫొగాట్ సెమీస్‌కు చేరడంతో మరో స్టార్ రెజ్లర్, ఒలింపిక్ పతక విజేత బజరంగ్ పునియా ప్రశంసలు కురిపించాడు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న వినేశ్ ఒలింపిక్స్‌లో అద్భుత ప్రతిభతో తానెంటో నిరూపించింది. వినేశ్ ప్రపంచాన్ని జయించబోతుందని కొనియాడాడు. ప్రతికూల పరిస్థితులకు ఎదురొడ్డి నిలబడి వినేశ్ సాధించిన విజయాన్ని చూసి భారతవని ఉప్పొంగిపోతుందని ప్రశంసించాడు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657